AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 306 | శుక్రవారం 19, జులై 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00



# మాట ఇచ్చాం.. మాఫీ చేశాం



## కాంగ్రెస్ మాటే... శిలాశాసనం
## రుణ మాఫీ సంబరాలు



రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ సచివాలయంలో ప్రారంభించారు. మొదటి విడతలో భాగంగా రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేయడం కోసం ఏకంగా రూ.6,098 కోట్లను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. దీని ద్వారా 11.5 లక్షల మంది రైతులకు లబ్ది కలగనుంది. రెండో విడతలో భాగంగా రూ.లక్షన్నర రుణమాఫీని ఈ నెలాఖరులోపు చేయనున్నారు. ఇక ఆగస్టు నెల దాటక ముందే రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేయనున్నారు. రైతుల రుణమాఫీ కోసం మొత్తంగా రూ.31 వేల కోట్లను ఖర్చు చేయనున్నారు. సచివాలయంలో గురువారం రుణమాఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

- లక్ష వరకు తొలిదశలో రుణాల మాఫీ
- సచివాలయం నుంచి అట్టహాసంగా ప్రారంభం
- పాస్‌బుక్కులే ప్రామాణికం...రేషన్ కార్డులు తనిఖీలకే పరిమితం
- తొలిదశలో 11.5 లక్షల మందికి లబ్ది
- లక్షలోపు రుణాలకు రూ.6,098 కోట్లు జమ
- ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యం
- హామీ ఇచ్చిన వరంగల్‌లోనే రాహుల్ కృతజ్ఞతా సభ
- సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

వార్త 2లో



# 23 నుంచి శాసనసభ సమావేశాలు

## జులై 25 లేదా 26వ తేదీల్లో బడ్జెట్

శాసనసభ,మండలి సమావేశాలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 23 నుంచి శాసనసభ, 24 నుంచి శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. శాసనసభ సమావేశాల నేపథ్యంలో జులై 25 లేదా 26వ తేదీల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది

వార్తలు 2లో



# రైతుబంధు నిధుల దారి మళ్లింపు

## 7వేల కోట్లు రుణమాఫీకి మళ్లించారన్న కెటిఆర్

రుణమాఫీ పేరిట రేవంత్ సర్కార్ మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు.



# హరీష్ రావు ..ఎక్కడ నీ రాజీనామా !

- రైతు రుణమాఫీ సవాల్ ఏమయ్యింది
- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రశ్న

వార్త 2లో

హరీష్‌రావు ..నీ రాజీనామా పత్రం ఎక్కడ? అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. రైతు రుణమాఫీ పై కేటీఆర్, హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. ప్రతిపక్ష నాయకులుగా ప్రభుత్వం చేసిన మంచి పనిని హర్షం వ్యక్తం చేయాలని తెలిపారు. భారతదేశ చరిత్రలో రైతు రుణమాఫీ సువర్ణ అక్షరాలతో లిఖింప దగ్గ కార్యక్రమం అన్నారు. రైతుబంధుకు, రైతు రుణమాఫీకి సంబంధం లేదన్నారు. రైతుబంధు యధావిధిగా అమలవుతుందన్నారు.

# రాజీనామాపై నాలుక మడతేసిన హరీష్ రావు

అన్ని హామీలు అమలు చేస్తేనే ..అంటూ మెలిక


వార్త 2లో





వార్త 2లో

# కవితకు ఎయిమ్స్‌లో పరీక్షలకు కోర్టు ఆదేశం




# దేశానికే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం...

- రుణమాఫీతో 16 ఏళ్ల రాజకీయ జీవితంలో మరుపురాని రోజు
- రుణమాఫీకి పాసు బుక్‌నే కొలబద్ద...
- పదేళ్ల అధికారంలో రూ.21 వేల కోట్లు మాఫీ చేయలేదు
- సోనియా, రాహుల్ ఇచ్చిన హామీని నెరవేర్చాం...
- నెలాఖరున వరంగల్‌లో రాహుల్ గాంధీకి కృతజ్ఞత సభ
- రైతులకు రుణమాఫీ చెక్కుల అందజేత
- వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ జిల్లాల రైతులతో రేవంత్ రెడ్డి మాటామంతీ

వార్త 4లో

# నిరుద్యోగ సమస్యలపై సిఎంతో చర్చిస్తాం: బల్మూరి

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

నిరుద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తామని, సానుకూలమైన ప్రకటన వచ్చేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తెలిపారు. నగరంలోని బేగంపేట్ టూరిజం లాజాలో నిరుద్యోగులతో ఎంపీ చామల కిరణ్‌తో కలిసి బల్మూరి సమావేశమై నిరుద్యోగుల డిమాండ్లపై చర్చించారు. ఈ సందర్భంగా బల్మూరి మాట్లాడుతూ.. డీఎస్సీ, గ్రూప్-2 పరీక్షల మధ్య తక్కువ వ్యవధి ఉందన్నారు. అయితే, అవి ఉద్దేశపూర్వకంగా ఇచ్చిన తేదీలు కావని చెప్పారు. గ్రూప్-2 పరీక్షలపై సానుకూలమైన ప్రకటన వచ్చేలా చూస్తామని, త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని తెలిపారు.



# 23 నుంచి శాసనసభ సమావేశాలు

## జులై 25 లేదా 26వ తేదీల్లో బడ్జెట్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

శాసనసభ,మండలి సమావేశాలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 23 నుంచి శాసనసభ, 24 నుంచి శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. శాసనసభ సమావేశాల నేపథ్యంలో జులై 25 లేదా 26వ తేదీల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది .పది రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పది రోజుల్లో రైతు భరోసా, కొత్త ఆర్ఓఆర్ చట్టం, తెలంగాణ లోగో మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుతో పాటు పలు బిల్లులపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో వరుసగా చర్చలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏయే శాఖలకు కేటాయింపులు ఎలా జరపాలనే అంశంపై అధికారులు సుదీర్ఘ కసరత్తు చేస్తున్నారు. దీనికితోడు కేంద్ర బడ్జెట్ తరవతనే బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. కేంద్రం కేటాయింపులను సరిచూసి బడ్జెట్ పెట్టే యోచనలో ఉన్నారు.

# రైతుబంధు నిధుల దారి మళ్లింపు

## 7వేల కోట్లు రుణమాఫీకి మళ్లించారన్న కెటిఆర్

హైదరాబాద్, , అక్షిత ప్రతినిధి :

రుణమాఫీ పేరిట రేవంత్ సర్కార్ మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధుల నుంచే రూ.7000 కోట్లు రుణమాఫీకి దారి మళ్లించారని ఆరోపించారు. రైతుబంధు డబ్బు నుంచి కొంత మొత్తం విదిల్చి రుణమాఫీ చేస్తున్నట్లు చెబుతున్నారన్నారు. 40 లక్షల మందికి పైగా రైతులు రూ.లక్ష వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. 2014, 2018లో కేసీఆర్ సర్కార్ రుణమాఫీతో పోలిస్తే పావు వంతు రైతులకే అర్హత కల్పించారన్నారు. 2014లోనే కేసీఆర్ సర్కార్ లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించిందని.. సుమారు 35 లక్షల రైతులకు లబ్ది చేకూర్చిందని తెలిపారు. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ.19,198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్దిదారుల సంఖ్య సుమారు 37 లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు రూ.2 లక్షల వరకు ఉన్న పంటరుణాలు అన్నీ వెంటనే మాఫీ చేయాలన్నారు. అర్హులైన అందరికీ రైతుబంధు విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# హరీష్ రావు ..ఎక్కడ నీ రాజీనామా !

## రైతు రుణమాఫీ సవాల్ ఏమయ్యింది

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్న

జగిత్యాల, అక్షిత ప్రతినిధి :

హరీష్‌రావు ..నీ రాజీనామా పత్రం ఎక్కడ? అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. రైతు రుణమాఫీ పై కేటీఆర్, హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. ప్రతిపక్ష నాయకులుగా ప్రభుత్వం చేసిన మంచి పనిని హర్షం వ్యక్తం చేయాలని తెలిపారు. భారతదేశ చరిత్రలో రైతు రుణమాఫీ సువర్ణ అక్షరాలతో లిఖింప దగ్గ కార్యక్రమం అన్నారు. రైతుబంధుకు, రైతు రుణమాఫీకి సంబంధం లేదన్నారు. రైతుబంధు యధావిధిగా అమలవుతుందన్నారు. రైతు రుణమాఫీని జీర్ణించుకోలేక కేటీఆర్, హరీష్ రావు, బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీకి రేషన్ కార్డుకు సంబంధం లేదన్నారు. పట్టాదారు పాస్ బుక్ కల్గిన ప్రతి రైతుకు ఋణ మాఫీ చేసి తీరుతామన్నారు. రైతు, రైతు కూలీ శ్రేయస్సే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని క్లారిటీ ఇచ్చారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు.. సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరిన విషయం తెలిసిందే.. సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌ను స్వీకరించిన హరీశ్‌రావు.. 'సీఎం సవాల్‌ను స్వీకరిస్తున్నాను అన్నారు. ప్రతిపక్షంగా అధికార పక్షం ఇచ్చిన హామీలను నెరవేర్చడం మా బాధ్యత అని అన్నారు. అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం దగ్గరకు వస్తాను.. ఆగస్టు 15లోపు మీరు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని ప్రమాణం చేశారు. ఆగస్టు 15లోపు పూర్తిగా రుణమాఫీ చేయాలి.. రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా? అని.. చేయకపోతే సీఎం పదవికి రాజీనామా చేస్తావా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. మరి జీవన్ రెడ్డి ప్రశ్నలకు హరీష్ రావును అందరూ ట్రోల్ కి గురిచేస్తున్నారు. రాజీనామా ప్రతంతో సిద్దంగా ఉండాలని సూచిస్తున్నారు. పేజీలు పేజీలు రాజీనామా ప్రతాలతో వస్తే సరిపోదన్నారు. రెండు లైన్లతో రాజీనామా ప్రతం ఉంటే చాలని హరీష్ రావును కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచిస్తున్నారు. మరిదీనిపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎలా స్పందిస్తారు. ఆయన చెప్పినట్లుగానే రాజీనామా చేస్తారా? అనే దానిపై ఉత్కంఠ నెలకుంది.

# రాజీనామాపై నాలుక మడతేసిన హరీష్ రావు

## అన్ని హామీలు అమలు చేస్తేనే ..అంటూ మెలిక

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు నాలుక మడతేశారు. రుణమాఫీపై తాను చెప్పినట్లుగానే రాజీనామా చేస్తా కానీ రేవంత్ ప్రభుత్వం అన్ని హామీలను అమలు చేయాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు. ఆగస్ట్ 15లోపు రైతు రుణమాఫీ హామీని అమలు చేస్తే హరీష్ రావు రాజీనామా చేస్తానని‌ఛాలెంజ్ విసిరారని, ఆ సంగతేంటో ముందు చెప్పాలని సోషల్ మీడియాలో కాంగ్రెస్ హడావిడి చేస్తోంది. రైతు రుణమాఫీని ముందుగానే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, తమ చిత్తశుద్ధి నిరూపించుకుంటోందని, హరీష్ రావు రాజీనామా చేసి తన మాట నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ నేతలు అన్నారు. ఈ ప్రశ్నలకు హరీష్ తాజాగా సమాధానమిచ్చారు. తానిప్పటికీ రాజీనామా ఛాలెంజ్‌కి కట్టుబడి ఉన్నానని, అయితే తాను చెప్పినట్టుగా కాంగ్రెస్ అన్ని హామీలు అమలు చేయాలని అన్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలతోపాటు 13 హామీలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేసారు. రైతు రుణమాఫీ సహా, అధికారంలోకి వస్తే 100 రోజుల్లోగా అమలు చేస్తామన్న హామీలన్నిటినీ నెరవేరిస్తే తాను తప్పకుండా రాజీనామా చేస్తానన్నారు హరీష్ రావు. ఆగస్ట్-15లోపు రుణమాఫీ పూర్తి చేయాలని, దానితోపాటు ఆరు గ్యారెంటీలు, 13 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తనకు పదవి ముఖ్యం కాదని, తన పదవి పోయినా ప్రజలకు న్యాయం జరిగితే అదే సంతోషమని అన్నారు హరీష్ రావు.తన ఛాలెంజ్ స్వీకరించి అయినా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేస్తే చాలన్నారు. కేవలం రైతు రుణమాఫీపైనే తాను మాట్లాడలేదని, హామీలన్నీ అమలు చేస్తేనే రాజీనామా అని చెప్పానని గుర్తు చేశారు.

# కవితకు ఎయిమ్స్‌లో పరీక్షలకు కోర్టు ఆదేశం

## జ్యుడీషియల్ కస్టడీ జులై-22 వరకు పొడిగింపు

న్యూ ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఎయిమ్స్‌లో చికిత్స పరీక్షలు నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. అలాగే కవిత జ్యుడీషియల్ కస్టడీ జులై-22 వరకు మరోసారి న్యాయస్థానం పొడిగించింది. కవిత .అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. జ్వరంతో బాధపడుతున్న ఆమెను మంగళవారం ఢిల్లీలోని దీన్ దయాల్ ఆస్పత్రికి తరలించి సుమారు రెండు గంటలపాటు చికిత్స చేయగా కుదుటపడ్డారు. ఆస్పత్రి నుంచి మళ్లీ తీహార్ జైలుకు తరలించారు. కాగా.. కవితకు వైద్య పరీక్షల కోసం ట్రయల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా..న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఎయిమ్స్ ఆస్పత్రిలో కవితకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులకు.. కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వైద్య పరీక్షలు అనంతరం నివేదికను కోర్టుకు అందించాలని కోర్టు సూచించింది. కాగా.. కవిత జ్యుడిషియల్ కస్టడీ ముగియగా.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జైలు అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ క్రమంలో తనకు ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలను, పరీక్ష ఫలితాల్లో వ్యత్యాసాలను మొత్తం పూసగుచ్చినట్లుగా న్యాయమూర్తి దృష్టికి కవిత తీసుకొచ్చారు.

# మాట ఇచ్చాం.. మాఫీ చేశాం

## కాంగ్రెస్ మాటే...శిలాశాసనం

## లక్ష వరకు తొలిదశలో రుణాల మాఫీ

## సచివాలయం నుంచి అట్టహాసంగా ప్రారంభం

## పాస్‌బుక్కులే ప్రామాణికం...రేషన్ కార్డులు తనిఖీలకే పరిమితం

## తొలిదశలో 11.5 లక్షల మందికి లబ్ది

## లక్షలోపు రుణాలకు రూ.6,098 కోట్లు జమ

## ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యం

## హామీ ఇచ్చిన వరంగల్‌లోనే రాహుల్ కృతజ్ఞతా సభ

## సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

: రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ సచివాలయంలో ప్రారంభించారు. మొదటి విడతలో భాగంగా రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేయడం కోసం ఏకంగా రూ.6,098 కోట్లను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. దీని ద్వారా 11.5 లక్షల మంది రైతులకు లబ్ది కలగనుంది. రెండో విడతలో భాగంగా రూ.లక్షన్నర రుణమాఫీని ఈ నెలాఖరులోపు చేయనున్నారు. ఇక ఆగస్టు నెల దాటక ముందే రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేయనున్నారు. రైతుల రుణమాఫీ కోసం మొత్తంగా రూ.31 వేల కోట్లను ఖర్చు చేయనున్నారు. సచివాలయంలో గురువారం రుణమాఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పథకం ద్వారా లబ్ది పొందిన వివిధ జిల్లాల రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖిగా వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. పలుచోట్ల జిల్లాల్లో రైతు వేదికల్లో ఉన్న రైతులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడేలా ఏర్పాట్లు చేశారు. రైతులకు రుణమాఫీపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తమకు ఆనందంగా ఉందని, పలువురు రైతులు నేరుగా సిఎంకు వివరించారు. పదేళ్లుగా ఎదురుచూస్తున్నామని, ఇలా చేస్తారని ఊహించలేదన్నారు. రుణమాఫీపై సోనియా, రాహుల్ మాటకు కట్టుబడి నిర్ణయం తీసుకున్నామని అన్నారు. వరంగల్ డిక్లరేషన్ మేరకు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ క్రమంలో వరంగల్‌లో ఎక్కడైతే రాహుల్ హామీ ఇచ్చారో అక్కడే కృతజ్ఞత సబను ఏర్పాటు చేసి, రాహుల్‌ను ఆహ్వానిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతికుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైందని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రుణమాఫీ అమలు చేస్తున్నామన్నారు. తొలివిడతగా రూ.1 లక్ష లోపు రైతు రుణాల మాఫీని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 110 రైతు వేదికల్లోని రైతులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సచివాలయం నుంచి ఆయన మాట్లాడారు. మొత్తం 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 కోట్ల నగదు జమ చేసినట్లు తెలిపారు. ఆర్థికశాఖ ఇప్పటికే బ్యాంకులకు నగదు జమ చేసింది. గతంలో రుణమాఫీ అమలు చేస్తామని ఐదేళ్లు కాలయాపన చేశారు. గత ప్రభుత్వం రుణమాఫీ పథకం సరిగా అమలు చేయలేదు. రైతు డిక్లరేషన్‌లో భాగంగా రైతులకు రుణమాఫీ చేస్తున్నాం. ఇంతకుముందు చెప్పినట్లుగానే ఈ నెలాఖరు నాటికి రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేస్తాం. పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ ఉంటుంది. కుటుంబాన్ని నిర్ధారించేందుకే రేషన్ కార్డు ప్రామాణికం. రుణాలు తీసుకున్న దాదాపు 6.36 లక్షల మందికి రేషన్ కార్డులు లేవు. అందుకే పాస్‌బుక్ ఆధారంగా రుణమాఫీ చేస్తున్నాం అని వివరించారు. గత ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పులు చేసింది. దీనికి ప్రతి నెలా రూ.7వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం. జీతాలు, పింఛన్ల కోసం రూ.5వేల కోట్లు కేటాయిస్తున్నాం. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే వివిధ పథకాల కోసం రూ.29 వేల కోట్లు ఖర్చు చేశాం. ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించాం. మొత్తం మూడు విడతల్లో రూ.31 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు దశల్లో రుణాల మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెండో విడత రుణమాఫీకి రూ.8వేల కోట్లు అవసరమని అంచనా. రూ.లక్షన్నర నుంచి రూ.2లక్షల వరకు ఉన్న రైతు రుణాలను ఆగస్టు 15లోపు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడో విడత రుణమాఫీకి రూ.15వేల కోట్లు అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఇది చారిత్రాత్మకరోజని, ఇది రైతులకు పండుగరోజని అన్నారు. ఇబ్బందులు ఎదురైనా, జనాలు అపహాస్యం చేసినా రైతుల రుణమాఫీ చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేస్తోందని.. బృహత్తర కార్యక్రమాన్ని కాంగ్రెస్ చేసి చూపించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సలహాదారు కె. కేశవరావు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. రైతు రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుండడంతో గాంధీ భవన్ లో భారీగా సంబరాలు జరిగాయి. ప్రభుత్వం రూ.2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, అధికార ప్రతినిధులు సత్యం శ్రీరంగం, కమల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా రైతులు సంబరాలు జరుపుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాల కు పాలాభిషేకం నిర్వహించారు.కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తొలిదశలో రైతులకు లక్ష వరకు రుణమాఫీ చేస్తుండటంతో ఘనంగా సంబరాలు చేసుకుంటున్నారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్దిదారులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. ఈ రాష్ట్రంలో ఉన్న షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకారం కేంద్ర బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న పంట రుణాలకు ఈ పథకం వర్తించనుంది. పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక నోడల్ అధికారిని నియమించగా, ఆ అధికారి నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్‌కు సమన్వ యకర్తగా వ్యవహరించనున్నారు. డిసెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.

# గుట్కాపై ఉక్కుపాదం

## రూ.11.14లక్షల గుట్కా, పాన్ మసాలా పట్టివేత

## ఇద్దరు అరెస్టు ..డిఎస్పీ రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :




భారి స్థాయిలో ప్రమాదకరమైన గుట్కా, పాన్ మసాలా స్వాధీనం చేసుకున్నామని, దానికి సంబంధించిన ఇద్దరిని అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేశామని డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు తెలిపారు. గురువారం రాత్రి స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణానికి చెందిన గోపారపురాజు, ఆకుతోట నరసింహ వద్ద నుంచి రూ.11,14, 010ల విలువ కలిగిన గుట్కా, పాన్ మసాలాలు స్వాధీనం చేసుకొన్న తెలిపారు. ప్రమాదకర నిషేదిత గుట్కా, పాన్ మసాలాలపై ఉక్కుపాదం మోపాలన్న రాష్ట్ర ప్రభుత్వ, జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఈ నెల 16న ఒన్ టౌన్ పోలీసులు పెద్ద బజార్ లోని రెండు షాపులలో జరిగిన దాడిలో ఓం ట్రేడర్స్ షాపు నందు సుమారు రూ.3,46, 370లు విలువ గలిగిన నిషేధిత గుట్కా, పొగాకు సంబంధిత నిషేదిత ఉత్పత్తులు, ఓం సాయి ట్రేడర్స్ షాపు నందు సుమారు రూ. 7,67, 640ల విలువ గలిగిన నిషేదిత గుట్కా, పొగాకు సంబంధిత నిషేదిత ఉత్పత్తులు స్వాధీన పరుచుకునట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి గతంలో 15 లక్షల విలువగల గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. తరచూ గుట్కా ప్యాకెట్లు విక్రయించి కేసుల్లో ఇరుక్కున్న ఇద్దరిని కోర్టులో హాజరు పరచగా జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జ్యుడీషియల్ కస్టడీపంపుతూ ఆదేశించారని తెలిపారు. అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. కేసును చేదించిన సిఐ సుధాకర్ ఎస్ఐ శ్రీను నాయక్ రవికుమార్ హెడ్ కానిస్టేబుల్ వి రాధాకృష్ణ పోలీస్ కానిస్టేబుల్ శ్రీను ఎస్ వెంకటేశ్వర్లు పి నాగరాజు మహిళా కానిస్టేబుల్ ఎస్. మీనా లను ఆయన అభినందించారు. కేసును చేదించి నేరస్తున్ని పట్టుకున్న ఇన్స్ పెక్టర్ జి.సుధాకర్, ఎస్.ఐ. లు బి.శ్రీనునాయక్, రవి కుమార్, హెడ్ కానిస్టేబుల్ బి.రాధాకృష్ణ, కానిస్టేబుల్స్ ఎన్. శ్రీను, ఎస్.వెంకటేశ్వర్లు, పి.నాగరాజు, ఎస్. మీనాలను నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించి, క్యాష్ రివార్డు ప్రకటించారని తెలిపారు.

# ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ

## దేశ చరిత్రలో ఇదో అపూర్వ ఘట్టం

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఇది సాధ్యమైంది

## మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఆనందం

కామారెడ్డి , అక్షిత ప్రతినిధి :

:దేశ చరిత్రలోనే ఒకేసారి రూ.2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ ఎప్పుడు జరగలేదని.. ఇదే తొలిసారి అని మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అది కూడా రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఇది సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. గురువారం దేశాయిపేట రైతు వేదికపై ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ముఖాముఖి కార్యక్రమంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.. ఇదో గొప్ప సంఘటనగా అభివర్ణించారు. రైతుల జీవితంలో ఇంత వరకు జరగని సంఘటన ఇప్పుడు జరుగుతుందన్నారు. తాను 2014 నుంచి 2018 వరకు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో రూ. లక్ష వరకు రుణాలను మాఫీ చేశామని గుర్తు చేశారు. అదీకూడా రూ.25 వేలు చొప్పున నాలుగు విడతలుగా చేశామని చెప్పారు. అందుకోసం నాడు రూ.16,170 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. అయితే 2018 అనంతరం రెండో విడత ప్రభుత్వంలో రూ. 20 వేల కోట్ల రుణాలు ఉండగా.. రూ.12 వేల కోట్ల వరకు మాత్రమే అందించారని తెలిపారు.

# అమ్మ ఒడి... అంగన్వాడి బడి





మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

అమ్మ మాట- అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ ఆర్.మమత బండమీదిగూడెం సెక్టార్ పరిధిలోని, ఉట్లపల్లి-2 అంగన్వాడి కేంద్రంలోని, గ్రామంలోని గర్భిణీ లు, బాలింతలు, అత్తలు, గ్రామ పెద్దలు, ప్రీ స్కూల్ పిల్లలకు సమావేశం నిర్వహించి, ప్రీ స్కూల్ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా, అంగన్వాడీ కేంద్రాలలో ఉచితంగా అందించే నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ టీచర్స్ అందరికీ ప్రీ స్కూల్ కార్యక్రమాలపైన ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని, ప్రీ స్కూల్ బుక్స్, మెటీరియల్ అందించడం జరుగుతుందని వివరించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కేంద్రాలలో పనికిరాని వస్తువులు ఉంటే తీసి, పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో కూరగాయలు మొదలగు మొక్కలను పెంచి కిచెన్ గార్డెన్ ను అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రాలలో, ఆహ్లాదకర వాతావరణాన్ని పిల్లలకు అందించాలని చెప్పారు..అదేవిధంగా సమావేశం అనంతరం అమ్మమాట -అంగన్వాడీ బాట కార్యక్రమం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలోసూపర్వైజర్ పి రేవతి, టీచర్స్ ఉమా మహేశ్వరి, నాగమ్మ ఆశా వర్కర్ కుమారి పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం నాణ్యతతో అందించాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

జనగామ, అక్షిత ప్రతినిధి:





జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన తయారీ పై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా కలెక్టర్ప్రతి గురువారం ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని మండల తహసీల్దార్, ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు అదేశం. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తగిన జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ప్రతి గురువారం ఎంపిడిఓలు, తహసీల్దార్లు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులందరూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా నేడు జిల్లాలోని అన్ని మండలాల్లోని, జనగామ, బచ్చన్నపేట, లింగాల గణపురం, నర్మెట... పాఠశాలలను సంబంధిత అధికారులు సందర్శించి మధ్యాహ్న భోజన తయారీని పర్యవేక్షించారు .ఈ నేపథ్యంలో మెనూ ప్రకారం వంటలను చేస్తున్నారా? లేదా? అనే అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వంట గది పరిశుభ్రతను పరిశీలించి తగు సూచనలు చేశారు.అలాగే తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు తదితర వాటిని తనిఖీ చేసి, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అదే విధంగా వంట సరకులను తనిఖీ చేసి, నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి వారంతా భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపిడిఓలు, తహసిల్దార్ లు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులందరికీ రుణమాఫీని వర్తింపచేయాలి...


### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్....

జనగామ, అక్షిత ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు లక్షలలోపు రైతు రుణమాఫీ పథకాన్ని అర్హులైన రైతులు పొందేందుకు వ్యవసాయ శాఖ, బ్యాంక్ అధికారులు సమన్వయంతో సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు.గురువారం నాడు, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వ్యవసాయ శాఖ, బ్యాంక్ అధికారులతో రైతు రుణమాఫీ పథకం అమలు తీరుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మొదటి విడత కింద 39,635 మంది రైతు కుటుంబాలకు ఈ రుణమాఫీ వర్తిస్తుందని, అందుకుగాను మూడు నియోజకవర్గాల వారీగా రూ. 233 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ప్రభుత్వ నిబంధనల మేరకుమొదటి విడతగా రూ.లక్ష వరకు, రెండవ విడతగా రూ. లక్ష 50 వేల వరకు, మూడవ విడతగా రూ. 2 లక్షల వరకు దశల వారీగా రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ మహాయజ్ఞాన్ని విజయవంతంగా నిర్వహించడంలో వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంక్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.ఎటువంటి సమస్యలు లేకుండా సామరస్యంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు.రేషన్ కార్డు లేని వారికి కూడా ఈ రైతు రుణ మాఫీ వరిస్తుందని తెలిపారు. రుణమాఫీ వర్తింపచేయడంలో గతంలో రైతులు ఇతరత్రా పథకాల చేత పొందిన రుణాలకు ఎటువంటి సంబంధం లేదని, కేవలం వ్యవసాయ రుణాలకు మాత్రమే ఈ రుణ మాఫీ వర్తిస్తుందన్నారు. రుణ మాఫీ పైన బ్యాంక్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.అనంతరం మహిళా శక్తి పథకాన్ని ప్రాధాన్యతాంశంగా భావించాలన్నారు.మత్స్య శాఖ ద్వారా సుమారుగా రెండు వేల మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, వారికి డిఆర్డిఏ ఏపీఎంలతో కలిసి బ్యాంకర్స్ మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని, పాడి, కోళ్ల పరిశ్రమ, ఆహార పదార్థాల ఉత్పత్తులు, మండలానికి ఒక మీ-సేవ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని,



అలాగే సోలార్ యూనిట్స్ చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు.ఈ అవగాహన సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారిణి లత, సహకార శాఖ అధికారి రాజేందర్ రెడ్డి, ఇతర బ్యాంక్ ల అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



# కక్కిరేణి గ్రామ సమస్యలు పరిష్కరించాలి







### సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

### కక్కిరేణిలో సిపియం పోరుయాత్ర

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

కక్కిరేణి గ్రామంలో అపరిష్కృతంగా పేరుకుపోయిన ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలపై నిర్వహించిన సిపియం పోరుయాత్ర సందర్భంగా గ్రామ శాఖ నాయకులతో కలసి గ్రామంలో పలు వీదులు పరిశీలన చేసి సర్వే నిర్వహచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కక్కిరేణి నుండి రామన్నపేట, మాంద్ర, పిల్లిగూడెం మరియు అక్కేనపల్లి,ఎన్నారం వెళ్ళే రహదారులు గుంతలమయంగా మారి ప్రయాణాలు నరకప్రాయంగా మారాయి. కక్కిరేణి నుండి రామన్నపేట వరకు బిటి రోడ్డు ద్వంసమయి ఆర్.టి.సి బస్సు సర్వీసు లేక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు.నూతనంగా నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో,నాసిరకం పనులతో మెట్లు,రీలింగ్ కూలిపోయి ప్రమాదకరంగా మారింది. నీటి ట్యాంకు శుద్ధి చేయాలన్నా చేయలేని పరిస్థితి అదేవిదంగా 8వ వార్డులో రెండో సారి సిసి వేసిన మళ్ళీ రోడ్డుపై మురుగు నీరు నిలిచి దోమల విహారంతో పరిసర గృహాల వారు రోగాల భారిన పడాల్సిన దుస్థితి ఏర్పడింది.2017 సం,, కోటి తొంబై లక్షలతో నిర్మించిన అసీఫ్ నహర్ కాల్వపై వంతెన 7 సం.పూర్తయినా ప్రారంభానికి నోచుకోలేదు. అంగన్ వాడీలకు సొంత భవనాలు లేక ఇతర భవనాల్లో కాలమెల్లదీస్తున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్యం లోపించి పరిపాలన పడకేసిందని వెంటనే అధికారులు గ్రామంలో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కమిటి సభ్యులు వేముల సైదులు,శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య,నాయకులు శివ కుమార్,సురేష్, పూలమ్మ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు దూరం కాకూడదు

## దాతల సహకారంను సద్వినియోగం చేసుకోవాలి







యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :

గ్రామీణ విద్యార్థులు ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు దూరం కాకూడదనే సంకల్పంతో బస్వాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కీ! శే! బెజ్జంకి వెంకట నర్సింహ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన వారసులు అందించే మెరిట్ స్కాలర్ షిప్ లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు. గురువారం భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెరిట్ విద్యార్థులకు, గ్రామ మాజీ సర్పంచ్ బెజ్జంకి వెంకట నర్సింహ రెడ్డి వారసులు బెజ్జంకి నరోత్తంరెడ్డి, బెజ్జంకి మాణిక్ రెడ్డి, సామ సుష్మా, కోమటిరెడ్డి స్వప్న లు అందించిన యాబది వేల రూపాయల నగదును నల్గురు విద్యార్థులకు (ఒక్కొరికి పన్నెండు వేల ఐదు వందలు) అందజేశారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ పుట్టిన ఊరును, చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం మెరిట్ స్కాలర్ షిప్ లు అందించి, విద్యార్థులను ప్రోత్సహించే దాతలకు ఆయన అభినందనలు తెలిపారు. విద్యార్థులు దాతల సహకారంను సద్వినియోగం చేసుకుని, ప్రయోజకులు కావాలని ఆయన కోరారు. అనంతరం దాతలను పాఠశాల ఉపాధ్యాయుల ఆద్వర్యంలో సన్మానం చేశారు. పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ డి. కృష్ణవేణి అద్యక్షతన జరిగిన సమావేశంలో



అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కొండ మడుగు బాలమణి, మెరిట్ స్కాలర్ షిప్ దాతలు సామ సుష్మా, కోమటిరెడ్డి స్వప్న, కుమారి రుచిక, గ్రామానికి చెందిన వికలాంగుల హక్కుల నాయకులు మచ్చ ఉపేందర్, మెరిట్ స్కాలర్ షిప్ లు పొందిన విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచితంగా బ్యాటరీ మోటార్ సైకిల్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వరంగల్ , అక్షిత బ్యూరో

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో అలిమ్కో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్యాటరీ మోటార్ సైకిల్ వాహనాలను దివ్యాంగులకు పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, పాల్గొన్న కలెక్టర్ సత్య శారదా దేవి జిల్లా అధికారులు....

## నిబంధనలు అతిక్రమించి మాడిపై చేసిన వెహికల్స్ సైలెన్సర్స్ తుక్కు తుక్కు చేసిన వరంగల్ ట్రాఫిక్ పోలీస్






వరంగల్, అక్షిత బ్యూరో:

శబ్ద కాలుష్యం చేస్తున్న బైకులను ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. వాటికి సంబంధించిన సుమారు 150 సైలెన్సర్లను వరంగల్ ఎంజీఎం జంక్షన్లో రోడ్డు రోలర్ సహాయంతో తొక్కించారు. ఎవరూ కూడా ఇలాంటి వాడొద్దని వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ అన్నారు. సౌండ్లతో శబ్ద కాలుష్యం పెంచుతున్నారని, ఇది ఒక ఫ్యాషన్గా యువతకు మారిందన్నారు. ఇలాంటివి పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వరంగల్ సిపినీ మర్యాద పూర్వకంగా కలిసిన నల్లబెల్లి నూతన ఎస్ఐ

వరంగల్, అక్షిత బ్యూరో:



నల్లబెల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్. ఐగా బాధ్యతలు చేపట్టిన టి. ప్రశాంత్ బాబు గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను మార్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. నీజాయితీతో విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ నూతన ఎస్. ఐ కి సూచించారు.

## మానవ మనుగడకు వృక్షాలు ఎంతో దోహదపడతాయి

### పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. ఎంవీఐ జిలాని

కోదాడ అక్షిత ప్రతినిధి

మానవ మనుగడకు వృక్షాలు ఎంత దోహద పడతాయని కోదాడ ఎం వీ ఐ జిలాని. మై హోమ్ ఎస్టేట్ మేనేజర్ చెరుకు అశోకు లు అన్నారు. గురువారం మై హోమ్ ఎస్టేట్ యాజమాన్యం రవాణా శాఖ సంయుక్తంగా మై హోమ్ ఎస్టేట్లో వనమాహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను చెట్టుగా ఎదిగేందుకు సంరక్షణ బాధ్యత తీసుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా 300 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చెరుకు అశోక్ . భాస్కర్ ముత్యాలు విష్ణువర్ధన్ రావు బాలు ప్రవీణ. పోలీసులు.డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# ప్రజల భాగస్వామ్యంతోనే గంజాయి నిర్మూలన



విశాఖ సెంట్రల్ జైలు కెపాసిటి 1200 మంది కాగా, అక్కడ 2000 మంది ఖైదీలు వున్నారు. అందులో 1200 మంది గంజాయి కేసుల్లో అరెస్టయిన అమాయక గిరిజనులే. దీనిని బట్టే గంజాయిని ఏ స్థాయిలో పండించి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారో అర్ధమౌతుంది.ఆంధ్ర రాష్ట్ర ఎన్నికల సందర్భంగా గంజాయి అంశం ప్రధాన ఎజెండాగా ముందుకొచ్చింది. ఎన్నికల అనంతరం గంజాయి మీద యుద్ధం పేరుతో కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక ప్రకటించింది. గత ప్రభుత్వం కూడా ఇదే గంజాయిపై యుద్ధం ప్రకటించి ఏజెన్సీలో పెద్ద ఎత్తున గంజాయి తోటలు నరికి కుప్పలు వేసి తగలబెట్టినాతరువాత ఆ విషయాన్నే విస్మరించింది. నేటి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రణాళికను పక్కాగా అమలు చేసి గంజాయిని నియంత్రించే విధంగా కార్యాచరణ వుండాలి.మాదక ద్రవ్యాల మత్తుకు యువత బానిస అవుతోంది. దీనిని నిర్మూలించాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. స్వయానా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా 2022 డిసెంబర్‌లో ఇదే విషయాన్ని ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఏకోన్ముఖంగా మాదక ద్రవ్యాలను నియంత్రించడంలో చిత్తశుద్ధి ప్రదర్శించాలి. దానికి కావాల్సిన ప్రణాళికను సిద్ధం చేసి ప్రజలను భాగస్వాములను చేయాలి. డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలి.మాదక ద్రవ్యాల ముఠాలు అంతర్ రాష్ట్రాలకు సంబంధించినవి. పాలకుల ఉదాసీనత కారణంగా అవి తమ పనులను యథేచ్ఛగా చేసుకుపోతున్నాయి. కట్టడి చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం కఠినంగా వ్యవహరించకపోవడంతో వాటి వ్యాపార సామ్రాజ్య విస్తరణకు అడ్డు అదుపు లేకుండా పోతున్నది.గంజాయి పంటను ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలో పండిస్తున్నారు. అంతర్ రాష్ట్ర గంజాయి ముఠాలు విత్తనాల సప్లయి, పెట్టుబడులు, వ్యాపారానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నాయి. పాలకులు చిత్తశుద్ధితో, గిరిజన ప్రజల భాగస్వామ్యంతోనే గంజాయిని అరికట్టడం సాధ్యమౌతుంది.గంజాయి సమస్య సామాజిక సమస్య. దీని మూలంగా అమాయక గిరిజనులు తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారు. ప్రశాంతమైన ఏజెన్సీ ప్రాంతంలో ఎందుకు గంజాయి వైపు వెళ్తున్నారు? ఒకవైపున గిరిజన ప్రాంతంలో పండిస్తున్న కాఫీ పంటను జాతీయ, అంతర్జాతీయ సంస్థలు కీర్తిస్తున్నాయి. మరొకవైపు ప్రకృతి వ్యవసాయానికి ఈ ప్రాంతం కేంద్ర బిందువుగా వుండేది. ఇక్కడ మిరియాలు, పసుపు, అపరాలు, వలెసలు వంటివి పండించుకొని జీవించేవారు. అలాంటి ప్రశాంతమైన ప్రాంతంలో అమాయక గిరిజనులు సాగు చేస్తున్న గంజాయి వైపు ఎందుకు వెళుతున్నారో కారణాలు విశ్లేషించాలి.ఏజెన్సీలో ప్రతి ఏడాది గంజాయి సాగు విస్తీర్ణం పెరుగుతున్నది. సుమారు 15 వేల ఎకరాలలో గంజాయి సాగు అవుతున్నదని అధికారులు చెబుతున్నారు. తక్కువ శ్రమతో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న ఆశ చూపి అటు వైపు మళ్ళించడం జరుగుతున్నది. వేల ఎకరాల సాగుకు పెట్టుబడులు ఎక్కడి నుండి వస్తున్నాయన్నది పెద్ద ప్రశ్న. గంజాయి పౌడర్, లిక్విడ్, చాక్లెట్ రూపంలో అమ్ముడవుతున్నది. గంజాయిని గిరిజనుల దగ్గర తక్కువ ధరలకు కొనుగోలు చేసి వ్యాపారులు కోట్లాది రూపాయల లాభాలు ఆర్జిస్తున్నారు. గంజాయి అమ్మకాల్లో గిరిజన యువతను ఉపయోగించుకుంటున్నారు. డబ్బుకు ఆశపడి నిరుద్యోగ యువత పోలీసులకు అడ్డంగా దొరికి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. పోర్టు, రైల్వే, బస్సు, కారు, మోటారు బైక్‌ల మీద రవాణా అవుతున్నాయి. పుట్టిన రోజు వేడుకల నుండి పబ్బుల వరకు ఈ మహమ్మారి విస్తరించింది. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు దీనికి బానిసలవుతున్నారు. వీటిని రవాణా చేసే విలాసవంతమైన వాహనాల నుండి సాధారణ వాహనాల వరకు సీజ్ చేయడంతో అవి పోలీస్ స్టేషన్లలో మగ్గుతున్నాయి. చివరికి అంతర్ రాష్ట్ర ముఠాల మధ్య తుపాకీ కాల్పులు జరిగిన ఉదంతాలు కూడా వున్నాయి. దాదాపు 25 వేల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుంతోందని అంచనా. ఎకరాకు 4000 మొక్కలు వేస్తే 1000 కిలో గంజాయి వస్తోంది. రూ. 5 లక్షల పెట్టుబడి పెడితే రూ. 50 లక్షలు వరకు లాభాలు వస్తున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి.1961లో నార్కోటిక్ డ్రగ్స్‌పై జరిగిన సమావేశంలో భారత ప్రభుత్వం కూడా%ా%గంజాయి పంట సాగును కూడా ఒక నేరంగా చూడాలని పేర్కొంది. అందులో భాగంగానే 1985లో హెరాయిన్, కొకైన్, గంజాయి పంటలను మాదక ద్రవ్య నియంత్రణ చట్టం పరిధి లోకి (ఎన్‌డిపిఎస్) తీసుకొచ్చారు. ఉత్పత్తి, రవాణా, అమ్మకం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ఇందులో సెక్షన్ 20 ప్రకారం అక్రమంగా సాగు చేస్తే 10 సంవత్సరాలు కఠిన కారగార శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా చెల్లించాలి. ఈ మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం సాధారణ గిరిజనులకు తెలియకపోవడంతో ఆ చట్టంలో అనేక సెక్షన్లను ఉపయోగించి అమాయక గిరిజనులు జైలు పాలౌతున్నారు. డబ్బు ఉన్న బడా బాబులు మాత్రం హైకోర్టుకి వెళ్ళి బెయిల్ తీసుకొని దర్జాగా తిరుగుతున్నారు. ఇదే వ్యాపారంలో స్థిరపడి విస్తరిస్తున్నవారు కూడా వున్నారు. దేశంలో ఒక్క ఉత్తరాఖండ్‌లో మాత్రమే గంజాయిని ప్రభుత్వ షరతులతో సాగు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్, జమ్ము కాశ్మీర్, మణిపూర్ రాష్ట్రాల్లో పరిశోధన అవసరాల కోసం స్వల్ప విస్తీర్ణంలో గంజాయి సాగుకు అనుమతులున్నాయి. ఏ అనుమతులు లేని ఆంధ్ర రాష్ట్రంలో విచ్చలవిడిగా సాగు జరుగుతు న్నదంటే%ా%వ్యాపారులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ యంత్రాంగం మద్దతుతోనే సాధ్యమని ప్రజల్లో నానుడి. ఇది ఒక్క రోజులో అయింది కాదు. సంవత్సరాల తరబడి ప్రభుత్వాలు ఉదాసీనంగా వుండడం వలన వేలాది ఎకరాలకు గంజాయి విస్తరించింది. ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛందంగా గంజాయి సాగుని అరికట్టాలి. సమగ్ర దృక్పథంతో ప్రజల సంపూర్ణ భాగస్వామ్యంతోనే గంజాయి సాగు నియంత్రణ సాధ్యం. ప్రభుత్వం ప్రకటించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలి.

# దేశానికే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం...



**రుణమాఫీతో 16 ఏళ్ల రాజకీయ జీవితంలో మరుపురాని రోజు**

**రుణమాఫీకి పాసు బుక్‌నే కొలబద్ద...**

**పదేళ్ల అధికారంలో రూ.21 వేల కోట్లు మాఫీ చేయలేదు**

**సోనియా, రాహుల్ ఇచ్చిన హామీని నెరవేర్చాం...**

**నెలాఖరున వరంగల్‌లో రాహుల్ గాంధీకి కృతజ్ఞత సభ**

**రైతులకు రుణమాఫీ చెక్కుల అందజేత**

**వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ జిల్లాల రైతులతో రేవంత్ రెడ్డి మాటామంతీ**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఇప్పటి వరకు ఆ మోడల్, ఈ మోడల్ అని పలువురు చెప్పుకున్నారు.... రూ.2 లక్షల రైతు రుణమాఫీతో ఇక నుంచి తెలంగాణ ప్రభుత్వం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా,





నమూనాగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జడ్పీటీసీ సభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా పార్లమెంట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పని చేశానని తెలిపారు. తన 16 ఏళ్ల రాజకీయ జీవితంలో ఈరోజు మరుపురాని రోజని ముఖ్యమంత్రి భావోద్వేగానికి గురయ్యారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించిన కార్యక్రమాన్ని రాష్ట్ర సచివాలయంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 577 రైతు వేదికల్లోని అన్నదాతలు, రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆయా రైతు వేదికల వద్దనున్న రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి స్వయంగా మాట్లాడారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ 2002, మే 6వ తేదీన వరంగల్లో రాహుల్ గాంధీ రైతు డ్లికరేషన్ ప్రకటించారని, నాడే రూ.2 లక్షల రుణమాఫీకి హామీ ఇచ్చామని గుర్తు చేశారు. 2023, సెప్టెంబరు 17వ తేదీన కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ ఆరు గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ హామీ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ అగ్ర నేతల హామీ ప్రకారం.. మంత్రివర్గ సహచరులు, అధికారుల సహకారంతో రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. కాంగ్రెస్ మాట ఇస్తే శిలా శాసనమని రుణమాఫీతో మరోసారి నిరూపణ అయిందని ముఖ్యమంత్రి అన్నారు. అరవై సంవత్సరాల ప్రజల ఆకాంక్షను గుర్తించి 2004లో కరీంనగర్ సభలో సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటుకు హామీ ఇచ్చారని, ఎక్కువ ఎంపీ సీట్లున్న ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా తీవ్రంగా నష్టపోతామని తెలిసినా ఇచ్చిన మాట మేరకు తెలంగాణ ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.మాట తప్పని,మడమ తిప్పని నాయకురాలిగా,తెలంగాణ ప్రజలు శాశ్వతంగా గుర్తుపెట్టు కునేలా సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతుల అనుమతితో తాను, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లి సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతామని అన్నారు. ఏ వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో రుణమాఫీ హామీ ఇచ్చామో అక్కడే కృతజ్ఞత సభ పెడతామని, ఆ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించి రాష్ట్ర రైతుల తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో పదేళ్ల అధికారంలో ఉన్న కేసీఆర్ రుణమాఫీ విషయంలో రెండుసార్లు మాట తప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. రూ.లక్ష రుణమాఫీతో తొలిసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రూ.16 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని, అయిదేళ్లలో దఫాదఫాలుగా కేవలం రూ.12 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారని మండిపడ్డారు. రూ.లక్ష రుణమాఫీతో రెండోసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రూ.12 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి దఫాదఫాలుగా కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే చేశారని, మొత్తంగా పదేళ్లలో రూ.21 వేల కోట్లకు మించి రుణమాఫీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఒకే సారి రుణమాఫీ చేయకపోవడం తో వడ్డీలు మిగిలిపోయి రైతుల అప్పులు తీరలేదన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉన్నా కేసీఆర్ ప్రజలకిచ్చిన మాటను నెరవేర్చలేదని విమర్శించారు. తాము ఒకేదఫా రూ.2 లక్షల మేర రుణాలను మాఫీ చేస్తున్నామన్నారు. తొలి విడతగా 0 నుంచి రూ.1 లక్ష వరకు ఉన్న రుణాలకు రూ.6,098 కోట్లను విడుదల చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. రెండో విడతగా 0 నుంచి రూ.1.50 లక్షల వరకు ఉన్న రైతులకు, మూడో విడతగా 0 నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఆగస్టు నెల పూర్తికాక ముందే రూ.31 వేల కోట్లను రైతు రుణ ఖాతాల్లో వేసి రుణ విముక్తులను చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం డిసెంబరు ఏడో తేదీనే ప్రమాణ స్వీకారంచేసినా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పక్రియను ప్రారంభించిన డిసెంబరు 9వ తేదీని పరిగణనలోకి తీసుకొని రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. డిసెంబరు 9న మరో పండుగ ఉందని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టిన రోజు డిసెంబరు 9వ తేదీనేనని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అందుకే 2018 డిసెంబరు 12 నుంచి 2023, డిసెంబరు 9 వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రుణమాఫీకి రేషన్ కార్డు ఉండాలనే అపోహను కొందరు సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రేషన్ కార్డు అనేది కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమేనన్నారు. రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక కాదని, రుణమాఫీకి పాస్ బుక్‌నే కొలబద్ద అని ముఖ్యమంత్రి తెలిపారు.భూమి ఉండి, ఆ భూమికి పాసు బుక్ ఉండి, పాసు బుక్‌పై రుణం తీసుకుంటే దానిని మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ విషయంలో కొందరు దొంగలు చేసే దొంగ మాటలను నమ్మొద్దని, దీనిపై అవగాహన కల్పించాలని ఆయన అధికారులు, రైతు వేదికల్లోని రైతులను కోరారు. రుణమాఫీకి సంబంధించి విద్యలేని, సాంకేతిక నైపుణ్యం లేని రైతులెవరికైనా సమస్యలు తలెత్తితే బ్యాంకు అధికారులను సంప్రదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆ సమస్యలు పరిష్కరించి రుణమాఫీ చేయాలని తాము బ్యాంకు అధికారులను కోరామని, అందుకు వారు అంగీకరించారని, అలా అంగీకరించినందుకు బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతు ఖాతాల్లోకి రుణమాఫీ సొమ్ము చేరేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా మంచి రైతు అని, ఆయన స్వయంగా వ్యవసాయం చేస్తారని, ఏ సమయం వచ్చినా, సందర్భం వచ్చినా రైతు సమస్యలపైనే మాట్లాడుతుంటారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసి రైతు సమస్యలను తెలుసుకున్నారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడినప్పుడు ఏడాదికి రూ.6,500 కోట్ల వడ్డీలు కట్టాల్సి ఉంటే, గత ప్రభుత్వం చేసిన రూ.ఏడు లక్షల కోట్ల అప్పులతో ఇప్పుడు నెలకు రూ.7 వేల కోట్లు వడ్డీలు చెల్లించాల్సి వస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం జీతాలు సరిగా ఇవ్వలేక పోయిందని, ఆర్థిక ఇబ్బందులున్నా ఎనిమిది నెలల కాలంలోనే రూ.29 వేల కోట్ల విలువైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పుడు రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. రుణమాఫీ చేయలేమంటూ మాకు సవాల్ విసిరిన వారిని రాజీనామా చేయమని తాము అడగమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే తప్పదని సవాళ్లు విసిరిన వారు గుర్తు పెట్టుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతు రుణమాఫీ హామీ ఇచ్చి నిలుపుకున్నందున సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు ధన్యవాదాలు తెలుపుదామా అని ముఖ్యమంత్రి రైతు వేదికల్లో ఉన్న రైతులను అడిగారు. అందుకు సమ్మతిస్తూ అంతా చప్పట్లతో ఆమోదం తెలపడంతో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలకు కృతజ్ఞత తీర్మానాన్ని ఆమోదించారు. త్వరలోనే మంత్రివర్గ సహచరులతో కలిసి ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీని వరంగల్ కృతజ్ఞత సభకు ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. రూ.లక్ష రుణమాఫీ అయిన పది మంది రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలానికి చెందిన మలిపెద్ది చెన్నమ్మ (తొమ్మిదిరేకుల గ్రామం), జర్పుల శంకర్ (చౌలపల్లి), కందుకూరు మండలానికి చెందిన చింతకింది భిక్షపతి (లేమూరు), బండి జగదాంబ (గూడూరు), ఎర్రా అండాలు (ముచ్చెర్ల), క్యాతరమోని మల్లయ్య (పెద్ద ఎల్కచర్ల-జిల్లేడ్ చౌదరిగూడ మండలం), గొడుగు చెన్నయ్య (అగిర్యాల-కొందుర్గ్ మండలం), మారమోని యాదమ్మ (తుమ్మలూరు-మహేశ్వరం మండలం), అరకోటం శారద (ముక్తమదారం-కద్తాల్ మండలం), విట్యాల అండాలు (కృష్ణ నగర్-ఫరూఖ్ నగర్ మండలం), మల్లిగారి మాణిక్య రెడ్డి (గోపులారం-శంకర్‌పల్లి మండలం) రుణమాఫీ చెక్కులు అందుకున్నారు. రుణమాఫీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు వేదికల వద్ద ఉన్న రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఖమ్మం జిల్లా వి.వెంకటాయపాలెం నుంచి కుతుంబాక సీతారాం, నాగర్ కర్నూల్ జిల్లా రామాపురం నుంచి రాములమ్మ, నల్గొండ జిల్లా నుంచి తిప్పర్తి రాజు, సంగారెడ్డి నుంచి కర్రోళ్ల శివయ్య, నారాయణపేట జిల్లా ధన్వాడ నుంచి కురువ లక్ష్మి, నిజామాబాద్ జిల్లా బోధన్ నుంచి రవి, ఆదిలాబాద్ జిల్లా తాంసీ నుంచి గుర్రి మహేందర్ తదితరులు సీఎంతో మాట్లాడారు.రుణమాఫీ చేసినందుకు సంతోషం వ్యక్తం చేసిన రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



## గంభీర్ పై బీసీసీఐకి రోహిత్, కోహ్లీ ఫిర్యాదు

**అక్షిత ప్రతినిధి :**

టీమిండియా కొత్త కోచ్ గంభీర్ కు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ బిగ్ షాక్ ఇచ్చారని సమాచారం. కోచ్ గా బాధ్యతలు చేపట్టే ముందు భారత క్రికెట్ నియంత్రణ మండలి నుంచి గంభీర్ ఆదనపు అధికారాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అతను జట్టు ఎంపికలో అధిక జోక్యం చేసుకుంటున్నట్లు అర్థమవుతుంది. ఇప్పటికే టీ20 ఫార్మాట్ లో రోహిత్ శర్మ వారసుడిగా సూర్య కుమార్ యాదవ్ ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. హార్దిక్ పాండ్యాను ఆటగాడిగానే కొనసాగించాలని గంభీర్ నిర్ణయించినట్లు నేషనల్ మీడియా కోడై కూస్తోంది. శ్రీలంక పర్యటనలో టీమిండియా మూడు టీ20లతో పాటు మూడు వన్డేలు ఆడనుంది. ఈ పర్యటన నుంచి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బూమ్రాలకు విశ్రాంతి ఇవ్వాలని సెలక్టర్లు భావిస్తున్నారు. అయితే శ్రీలంకతో వన్డే సిరీస్ కు సీనియర్ ఆటగాళ్ళంతా అందుబాటులో ఉండాలని గంభీర్%ా%. సెలెక్టర్లను కోరినట్లు వార్తలు వచ్చాయి. అంతేకాకుండా హెూమ్ సీజన్ కు ముందు అతను ఎన్సీఏ వేదికగా ప్రాక్టీస్ క్యాంప్ నిర్వహించాలనుకుంటున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అయితే.. తాము శ్రీలంక టూర్ కు వెళ్లబోమని.. గంభీర్ పై బీసీసీఐకి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఫిర్యాదు చేశారట.




# ఫీల్డ్‌లోకి దిగకముందే గౌతమ్ గంభీర్ మార్క్

## టీమిండియా వదిలేసిన టాలెంటెడ్ బౌలర్‌ను దించనున్న గంభీర్!

**అక్షిత ప్రతినిధి :**

టీమిండియా హెడ్ కోచ్‌గా ఇంకా పూర్తి స్థాయిలో బాధ్యతలు తీసుకుని ఫీల్డ్‌లోకి దిగకముందే గౌతమ్ గంభీర్ తన మార్క్ చూపిస్తున్నాడు. ఈ నెల 27 నుంచి శ్రీలంకతో ప్రారంభం అయ్యే టీ20 సిరీస్‌తో గంభీర్ హెడ్ కోచ్‌గా ఛార్జ్ తీసుకోనున్నాడు. శ్రీలంకతో మూడు టీ20 సిరీస్‌తో పాటు మూడు వన్డేలు ఆడనుంది భారత జట్టు. ఈ సిరీస్‌ల కోసం నేడో రేపో జట్లను ప్రకటించనున్నారు సెలెక్టర్లు. అయితే.. ఈ ఎంపికలో కూడా గంభీర్ తన ముద్ర చూపించాలని భావిస్తున్నాడు. అందుకోసం ఓ టాలెంటెడ్ బౌలర్‌ను తిరిగిర టీమిండియాలోకి తేవాలని భావిస్తున్నాడు. దాదాపు మూడేళ్ల నుంచి టీమిండియాకు దూరంగా ఉన్న ఓ యంగ్ బౌలర్‌ను తిరిగి తీసుకొచ్చే ప్లాన్‌లో గంభీర్ ఉన్నట్లు తెలుస్తోంది. మూడేళ్ల క్రితం అంటే 2021లో శ్రీలంకతోనే చివరి సారి ఆడిన యువ



బౌలర్ నవ్‌దీప్ సైనిని మళ్లీ టీమిండియాలోకి తీసుకోవాలని సెలెక్టర్లు గంభీర్ సూచన చేసినట్లు సమాచారం. జట్టు స్పీడ్ బౌలింగ్ స్ట్రెంత్ పెంచేందుకే గంభీర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే.. సైనిని టీ20 జట్టులోకి తీసుకుంటే.. మొహమ్మద్ సిరాజ్‌ను పక్కనపెట్టి.. కేవలం వన్డేలకు పరిమితం చేసే అవకాశం ఉంది. బుమ్రా, అర్షదీప్ సింగ్ ప్రస్తుతం టీ20ల్లో బెస్ట్ బౌలర్లుగా ఉన్నారు. షమీ రీఎంట్రీ ఇస్తే అతన్ని కూడా కదిపే ఛాన్స్ లేదు. ఇక మిగిలింది సిరాజ్ మాత్రమే. వన్డేల్లో సిరాజ్‌కు అద్భుతమైన ట్రాక్ రికార్డ్ ఉంది. కానీ, టీ20ల్లో మాత్రం సిరాజ్‌కు అంత గొప్ప స్టాట్స్ లేవు. పైగా సిరాజ్‌కు సైని మంచి రీప్లేస్‌మెంట్ అవుతాడు. ఇద్దరు రైట్‌ఆర్మ్ పేసర్లే, వేగంగా కూడా దాదాపు ఒకే విధంగా ఉంటుంది. అయితే.. సిరాజ్ కంటే టీ20లకు సైని అయితే బెటర్ అని గంభీర్ భావిస్తున్న నేపథ్యంలోనే అతనికి మూడేళ్ల తర్వాత టీమిండియాలో చోటు దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. టీమిండియా తరపున 2 టెస్టులో 4 వికెట్లు, 8 వన్డేల్లో 6 వికెట్లు, 11 టీ20ల్లో 13 వికెట్లు పడగొట్టాడు సైని. హర్యానాకు చెందిన ఈ బౌలర్ ఐపీఎల్‌లో ఢిల్లీకి ఆడాడు. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ టీమ్‌లో ఉన్నాడు. ఈ ఏడాది అతనికి ఐపీఎల్‌లో ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆడే అవకాశం రాలేదు. ఐపీఎల్ 2023, 2022లో కూడా పెద్దగా ప్రభావం చూపలేదు. అయినా కూడా గంభీర్ అతనిపై చాలా నమ్మకం పెట్టుకున్నాడు. మరి సైనిని తిరిగి టీమ్‌లోకి తీసుకురావాలనే గంభీర్ ఆలోచనపై మీ అభిప్రాయాలను కామెంట్ల రూపంలో తెలియజేయండి.

## గిల్ తో పెళ్లిపై క్లారిటీ ఇచ్చిన బ్యూటీ!

**అక్షిత ప్రతినిధి :**



క్రికెట్ కు సినిమా రంగానికి అవినాభావ సంబంధం ఉంది. చాలా మంది స్టార్ క్రికెటర్లు హీరోయిన్స్ ను పెళ్లి చేసుకున్న విషయం మనకు తెలియనిది కాదు. విరాట్ కోహ్లీ–అనుష్క శర్మ ఇందుకు చక్కటి ఉదాహరణ. ఇక పలానా క్రికెటర్లు, పలానా హీరోయిన్స్ తో రిలేషన్ షిప్ లో ఉన్నారని ఎన్నో వార్తలు మనం వింటూనే ఉంటాం. టీమిండియా స్టార్ శుబ్ మన్ గిల్ గురించి రోజూ ఏదో ఒక వార్త వింటూనే ఉంటాం. కొన్ని రోజుల క్రితం ఓ హీరోయిన్ తో శుబ్ మన్ గిల్ పెళ్లి జరగబోతుందనే వార్త వైరల్ గా మారిన విషయం తెలిసిందే. తాజాగా గిల్ తో పెళ్లిపై క్లారిటీ ఇచ్చింది ఆ బ్యూటీ. పూర్తి వివరాల్లోకి వెళితే.. శుబ్ మన్ గిల్.. టీమిండియాలోకి వచ్చిన అతి కొద్ది కాలంలోనే అద్భుతమైన క్రికెటర్ గా గుర్తింపు సంపాదించుకున్నాడు. అలాగే జట్టులో స్థానం సుస్థిరం చేసుకున్నాడు. ఆటతో ఎంత పేరు తెచ్చుకున్నాడో.. ప్రేమ వ్యవహారాల్లో కూడా అంతే పేరు తెచ్చుకున్నాడు. సారా టెండుల్కర్ తో పాటుగా ఓ హీరోయిన్ తో రిలేషన్ లో ఉన్నట్లు న్యూస్ వైరల్ అయిన విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు ఏకంగా సీరియల్ హీరోయిన్ తో డిసెంబర్ లో పెళ్లి పీటలెక్కబోతున్నాడన్న వార్త హాట్ టాపిక్ గా మారింది. ఆ హీరోయిన్ పేరి రిద్దిమా పండిట్. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చింది. రిద్ధిమా పండిట్ మాట్లాడుతూ..'శుబ్ మన్ గిల్ కు నాకు ఎలాంటి సంబంధం లేదు. అతడొక గొప్ప స్పోర్ట్స్ పర్సన్ అని నాకు తెలుసు.

# బడ్జెట్‌లో పన్నులు తగ్గాలి

## దేశంలోని 56 శాతం మందిది ఇదే మాట

## ఉపాధి కల్పనకూ పెద్దపీట వేయాలన్న అభిప్రాయాలు

## ఓ తాజా సర్వేలో వెల్లడి

**న్యూఢిల్లీ, :**

ద్రవ్యోల్బణం విజృంభిస్తున్న నేపథ్యంలో దేశంలో చాలామంది రాబోయే బడ్జెట్‌లో ఆదాయ పన్ను (ఐటీ) కోతల్ని ఆశిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను ఈ నెల 23 (మంగళవారం)న లోక్‌సభలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రకటించనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో జరిగిన ఓ సర్వేలో ఏకంగా 56 శాతం మంది ఆదాయ పన్నుల భారం నుంచి ఉపశమనాన్ని కోరుకుంటున్నట్టు తేలింది. నిజానికి ఇప్పటికే భారతీయ వ్యాపార, పారిశ్రామిక వర్గాలు సైతం ఇదే అంశాన్ని మోదీ సర్కారు దృష్టికి తీసుకెళ్లాయి. మార్కెట్‌లో వినిమయ సామర్థ్యం, కొనుగోలు శక్తి పెరగడానికి పన్ను కోతలు దోహదం చేస్తాయని, జనాల చేతుల్లో మరింత నగదు ఉండేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆర్థిక మంత్రిని కోరాయి.

నిరుద్యోగ సమస్యపై..

ఈసారి బడ్జెట్‌లో నిరుద్యోగ సమస్య పరిష్కారం దిశగా కూడా అడుగులు వేయాలని 37 శాతం మంది కోరుకుంటుండటం గమనార్హం. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, వాటిని పెంచడంపై బడ్జెట్ దృష్టిపెడితే బాగుంటుందని ఎకనామిక్ టైమ్స్ ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఈ సర్వేలో అభిప్రాయపడ్డారు. అయితే గత రెండు పర్యాయాలతో పోల్చితే ఈ దఫా కేంద్రంలో మోదీ సర్కారుకు మెజారిటీ తగ్గిన సంగతి విదితమే. మిత్రపక్షాల మద్దతుతో గద్దెనెక్కాల్సి వచ్చింది. దీంతో ఈ బడ్జెట్‌లో ఇతర పార్టీల అభిప్రాయాలనూ బీజేపీ గౌరవించాల్సి వస్తున్నది. కాబట్టి పెద్దగా బడ్జెట్‌పై ఆశలు పెట్టుకోవద్దన్న అంచనాలూ వినిపిస్తున్నాయి. గతంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా పన్ను తగ్గింపులకు ఇక ఆస్కారం లేదని చెప్పడం గమనార్హం. ట్యాక్స్‌పేయర్లు తమకు ఏది లాభమో తెలుసుకుని కొత్త, పాత పన్ను విధానాలను ఎంచుకోవాలంటూ సూచించారు.

### సుంకాలను హేతుబద్ధం చేయాలి

బడ్జెట్‌లో కస్టమ్స్ సుంకాలను ప్రభుత్వం హేతుబద్ధం చేయాలని ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) కోరింది. ఇది దేశంలో ఉక్కు, సోలార్ బ్యాటరీ, అల్యూమినియం, లిథియం సెల్స్ తయారీకి ఊతమివ్వగలదని ఐసీసీ అధ్యక్షుడు అమేయ ప్రభు అన్నారు. విదేశాల నుంచి దేశంలోకి దిగుమతి అవుతున్న ఆయా ముడి సరకులపై సుంకాలు భారంగా పరిణమించాయన్నారు. ఇదిలావుంటే తయారీ రంగంలో కొత్త కంపెనీల కోసం గతంలో ప్రకటించిన లాభదాయక పన్ను విధానాన్ని పొడిగించాలని ట్యాక్స్ కన్సల్టెన్సీ సంస్థ పీడబ్ల్యూసీ అంటున్నది.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## విభోర్ ప్లాంట్ సామర్థ్యం రెట్టింపు

**హైదరాబాద్,**

మహబూబ్‌నగర్‌లో ఉన్న ప్లాంట్ సామర్థ్యాన్ని రెట్టింపు చేస్తున్నట్లు విభోర్ స్టీల్ ట్యూబ్స్ ప్రకటించింది. ఈ యూనిట్‌లో కొత్తగా జీఐ(గల్వానీజింగ్ ఐరన్) యూనిట్‌ను ప్రారంభించడం వల్లనే ఈ ప్లాంట్ కెపాసిటీ 24 వేల టన్నుల నుంచి 48 వేల టన్నులకు చేరుకున్నదని కంపెనీ ఎండీ విభోర్ కౌశిక్ తెలిపారు. ఈ ప్లాంట్ సామర్థ్యం రెట్టింపు చేయడంతో దేశవ్యాప్తంగా కస్టమర్లకు అందించడానికి వీలు పడనున్నదని, భవిష్యత్తులో ఈ యూనిట్ స్టీల్ ట్యూబ్స్, పైప్స్ ఇండస్ట్రీకి కేంద్ర బిందువుగా మారుతున్నదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. హర్యాన కేంద్రంగా సేవలు అందిస్తున్న వీఎస్‌టీఎల్‌కు దేశవ్యాప్తంగా మహారాష్ట్రలో, తెలంగాణలో ప్లాంట్లు ఉన్నాయి. ఈ రెండు యూనిట్లతో ఏటా 2.21 లక్షల టన్నులను ఉత్పత్తి చేస్తున్నది. అలాగే ఒడిశాలో ఏర్పాటు చేయతలపెట్టిన ప్లాంట్ అందుబాటులోకి వస్తే మొత్తం సామర్థ్యం 3.41 లక్షల టన్నులకు చేరుకోనున్నది.



# 'రుణమాఫీ సహసోపేతమైన చర్య'





**నకిరేకల్ అక్షిత చిట్యాల ప్రతినిధి**

రైతులకు రుణమాఫీ చేయడం సాహసోపేతమైన చర్య అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తే రాజకీయాల నుండి తప్పుకుంటామన్న వారికి ఇదో కనువిప్పు అని చెప్పారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని రైతు వేదికలో గురువారం సాయంత్రం రైతు సంబరాల్లో ఆయన పాల్గొన్నారు.అనంతరం గ్రామంలో రైతులతో కలిసి ట్రాక్టర్ ను నడిపి గ్రామంలోని రైతులు డప్పుచప్పుల్లతో ఆనందం వ్యక్తం చేస్తు ర్యాలీ నిర్వహించారు. రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఎస్ఈడి స్క్రీన్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని రైతులతో కలిసి ఆయన వీక్షించారు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తే రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పినం ఈరోజు అమలు చేస్తున్నామన్నారు.ఎవరు ఎన్ని ఛాలెంజ్ లు చేసినా మన ముఖ్యమంత్రి గారు ఏక కాలంలో రుణాలు మాఫీ చేస్తూ ర్కెతుల పక్షపాతిగా నిలుస్తున్నారని తెలిపారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నకిరేకల్ నియోజకవర్గ రైతుల తరపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ రాష్టంలో రైతు రాజ్యం వచ్చిందని అన్నారు,రేపు అన్ని మండల కేంద్రాల్లో ర్యాలీలు, పాలభిశేకలు చేసి రాష్ట్ర ప్రభుత్వం కి ధన్యవాదాలు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా నాయకులు పోకల దేవదాసు, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, సింగిల్ విండో డైరెక్టర్ నర్రమోహన్ రెడ్డి, ఏర్పుల పరమేష్, కోసనం అశోక్ వ్యవసాయశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

జిల్లాలో 56217 కుటుంబాలకు రూ. 282.98 కోట్ల రుణమాఫీ.సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్. రైతులక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కోదాడ నియోజక వర్గ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు. గురువారం మోతె మండలం రైతు వేదిక లో రైతులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్ర చరిత్రలో శుభదినంగా అభివర్ణించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, శాసన సభ స్పీకర్ , శాసన మండలి చైర్మన్ , మంత్రులు, ఉన్నతాధికారులతో హైదరాబాద్ లో రుణమాఫీ కార్యక్రమంలో పాల్గొని రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రారభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోదాడ నియోజక వర్గంలో 6 మండలాల్లో 16864 మంది రైతులకు రుణమాఫీ జరుగుతుందని అన్నారు. రుణమాఫీలో ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే వ్యవసాయ



అధికారులను సంప్రదించాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన తదుపరి వరంగల్ డిక్లరేషన్ లో రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని ఆగస్టు 15 నాటికి తప్పక అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం తేదీ 12.12.2018 నుండి 9.12.2023 వరకు రైతుల రెండు లక్షల రుణమాఫీ నిధులు బ్యాంకులకు చెల్లించనున్నట్లు తెలిపారు. తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో 56217 కుటుంబాలకు మొదట విడతలో రూ. 282.98 కోట్లు రుణమాఫీ చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. జిల్లాలోని మొదట విడత రుణ మాఫీ లో సూర్యాపేట నియోజక వర్గం లో 11623 మంది కుటుంబాలు, తుంగతుర్తి 11209 కుటుంబాలు, కోదాడ 16864 కుటుంబాలు, హుజూర్ నగర్ లో 16521 కుటుంబాలు మొత్తం 56217 కుటుంబాలు ఋణమాఫీ జరిగినట్లు తెలిపారు. జిల్లాలో 23 రైతు వేదికలలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారని తెలిపారు. రైతులు రుణమాఫీ లో ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే ఆయా మండలాల వ్యవసాయ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని అలాగే జిల్లా స్థాయిలోని కలెక్టరేట్ లో హెల్ప్ డెస్క్ 6281492368 ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తేదీ. 12.12.2018 నుండి 9.12.2023 వరకు జిల్లాలో రైతులు తీసుకున్న పంట రుణాలను మూడు విడతల్లో రూ. రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 నాటికి చెల్లింపులు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ. డి.ఏ శ్రీధర్ రెడ్డి, ఆర్.డి.ఓ సూర్యనారాయణ, ప్రత మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సూదుల దేవేందర్ కు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**



మండలంలోని బురాన్ పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్ ఇటీవల మరణించగా గురువారం రోజు వారి దశ దిన కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకులు నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు అశ్రఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మునుపెన్నడూ లేదు దేశంలోనే ప్రథమం రుణ మాఫీ సంబరాలు

## సిఎం రేవంత్, రాహుల్ గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం

## ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**







తెలంగాణ ప్రభుత్వం చేయడంతో మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని రైతు వేదికల వద్ద సంబరాలను నిర్వహించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రుణమాఫీ చేసిన సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. రైతులంతా చాలా సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు ఈ సందర్భంగా మిర్యాలగూడ రైతు వేదిక ప్రధాన గేటు నుంచి రాజీవ్ చౌక్ వరకు సంబరాల భారీ ర్యాలీలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ట్రాక్టర్ నడుపుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. రైతు వేదికలో ఏడిఏ పారెడ్డి నాగమణి, ఎంఎఓ గుర్రం సరిత, తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్రెడ్డి, నాయకులు బసవయ్యగౌడ్, షాగం జలాందర్ రెడ్డి, మాజీ ఎంపిపి షేక్ జిందా, డిసీసీబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, ఎఇలు సైదులు, స్వప్న, షఫీ, రమేష పాల్గొన్నారు.





# 2 లక్షల రూపాయల రుణమాఫీ తో రైతుల సంబరాలు



**ఆర్మూర్, , అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్, అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్మూర్ వచ్చినప్పుడు అంబేద్కర్ చౌరస్తాలో సిద్దులగుట సాక్షిగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన విధంగానే ఇచ్చిన మాటకు కట్టుబడి రెండు లక్షల రుణమాఫీకి సంబంధించిన రైతుల ఖాతాలోకి డబ్బులు వేయడం జరిగింది. దీనికి ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాజా గౌడ్, వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవి లావణ్య, అయ్యప్ప శ్రీనివాస్,,ఆర్మూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ షైక్ మున్నా,పండిత్ పవన్, మాజీ డిసిసిబి డైరెక్టర్ పత్తిపురు శ్రావణ్ రెడ్డి,ఆర్మపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిబాబా గౌడ్,ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నారెడ్డి, జాంబీ హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గోర్థ దేవేందర్,మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ లింగా గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఫతేపూర్ పోచన్న,ఆర్మూర్ కౌన్సిలర్లు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు సొసైటీ చైర్మన్లు సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# కొడంగల్ లో రుణమాఫీ సంబరాలు

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**



తెలంగాణ రైతు లోకానికి సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ పథకాన్ని సీఎం నిన్న ప్రారంభించారు. తొలి విడత భాగంగా నిన్నటి నుంచి రూపాయలు. లక్ష లోపు రుణాలున్న 11.50 లక్ష మంది రైతుల ఖాతాలోకి డబ్బులు జమ చేశారు. మొత్తం మూడు విడతల గా రుణమాఫీ చేస్తుండగా... ఆగస్టు 15 నాటికి రెండు లక్షల మాఫీ చేయనున్నారు. నిన్న సాయంత్రం నాలుగు గంటలకు ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 110 రైతు వేదికల్లో ని రైతులతో సమావేశమై తొలి విడతలో రూ. లక్షలు రుణమాఫీని ప్రారంభించారు. దీంతో వెంటనే 11.50 లక్షలమంది రైతుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అయ్యాయి. మాపినిధులు రుణాలలో జమ అయ్యా ఏమని మెసేజ్ ఫోన్ కు వచ్చిన వెంటనే ఆ రైతుల హర్షం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీతో జిల్లా అంతట రైతులు సంబరాల్లో మునిగిపోయారు. కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ప్రజలు ఆటపాట లతో నేతృతంలో సంబరాలు అంబా రానుంటాయి. కాంగ్రెస్ జై నినాదాలతో జరిగిన రుణమాఫీ సంబరాలలో బాణాసంచు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కాంగ్రెస్ నాయకులు కృష్ణం రాజు,శంకర్ నాయక్,దాము, యూసుఫ్ ఖాన్, యూసఫ్, నందారం ప్రశాంత్, బోయిన రాములు, కుమ్మరి నాగప్ప, గోడల రామ్ రెడ్డి, సుక్కయ్య, మరియు తదిపరులు పాల్గొన్నారు.

# జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు అత్యుత్సాహం.

## లారీ డ్రైవర్ ను బూతులు తిడుతూ చెయ్యి చేసుకున్న ట్రాఫిక్ ఎస్ ఐ యాదగిరి..

## చాలన్లు వేయాలిగాని ఇదేందంటూ ట్రాఫిక్ పోలీస్ ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వాహనదారులు

**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

రోడ్డు పక్కన వాహనాలు నిలిపినందుకు చాలన్లు వేయాలి కానీ ఇలా బూతులు తిడుతూ చేయి చేసుకోవడం ఏంటని ట్రాఫిక్ పోలీస్ ల తీరుపై ప్రజలు విమర్శిస్తున్నారు.. దుండిగల్ పురపాలక పరిది గండిమైసమ్మ చౌరస్తాలో సాంకేతిక సమస్య వల్ల ఓ లారీ డ్రైవర్ నో పార్కింగ్ ప్లేస్ లో లారీ ఆపాడు,నో పార్కింగ్ ప్లేస్ లో లారీ ఆగి ఉండడాన్ని గమనించిన జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ ఐ యాదగిరి లారీ డ్రైవర్ ను పిలిచి బూతులుతిడుతూ చెయ్యి చేసుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో తప్పు చేస్తే చాలన్లు వేయాలిగాని బూతులు తిడుతూ కొట్టడం ఏంటంటూ పోలీస్ ల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,కొందరి పోలీస్ ల ప్రవర్తన వల్ల పోలీస్ డిపార్ట్మెంట్ కు మచ్చ వచ్చవస్తుందని ఫ్రెండ్లీ పోలీస్ అన్న పదానికి అర్థంలేకుండా పోతుందంటున్నారు,ఇటువంటి వారిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్లు వినిపిస్తున్నాయి...





# అక్షిత ఎఫెక్ట్ ఎట్టకేలకు స్పందించిన గ్రామ కార్యదర్శి సిబ్బంది..

## మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నీళ్లు వృధాగాపాయె..

## అనే అక్షిత జాతీయ దినపత్రికలో వార్త కథనానికి కదిలిన అధికారులు...

## మరమ్మత్తులు చేపట్టారా అని ప్రశ్నిస్తున్న ప్రజలు సిబ్బంది నిర్లక్ష్యమా..అధికారుల వైఫల్య మా..?

**అక్షిత, ప్రతినిధి వర్ధన్నపేట్ :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి పలు సందర్భాలలో చెప్తుంటే విన్నానం కానీ..అధికారుల పని తీరు మాత్రం ఇలా ఉంది మారుమూల గ్రామం అభివృద్ధికి ఆమడ దూరం రూరల్ వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం గ్రామం రామవరం లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నుండి వృధాగా నీరు ఏరులై పారుతున్న పట్టించుకోకపోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అధికారులు ఉన్నట్లా లేనట్లా అనే అక్షిత జాతీయ దినపత్రికలో వార్త కథనానికి స్పందించిన గ్రామ కార్యదర్శి సిబ్బంది వెంటనే మిషన్ భగీరథ వాటర్ ట్యాంకి మరమ్మతులు చేపట్టారు.. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు.అధికారులు రామవరం గ్రామ ప్రజలు అక్షిత జాతీయ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి ఎట్టకేలకు స్పందించి మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ మరమ్మతలు చేపట్టినందుకు అక్షిత యజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు..





ఆదివారం, 14 జులై 2024

మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నీళ్లు వృధాగాపాయె..

మరమ్మత్తులు చేపట్టారా అని ప్రశ్నిస్తున్న ప్రజలు సిబ్బంది నిర్లక్ష్యమా.అధికారుల వైఫల్యం.?

పలుమార్లు ఎంపీపీ ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లిన.మాజీ ఎంపీటీసీ మరమ్మతులు చేపట్టని కార్యదర్శి...

వాటర్ ట్యాంక్ నుండి రోజుకు రెండు గంటల నీళ్లు వృధాగ పోతున్న పట్టించుకోకపోవడం ఏంటని..?

[illegible]

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com









# పాటతోనే కాదు.. అందంతోనూ మతులు పోగొడుతున్న శ్రేయా గోషాల్

శ్రేయా గోషాల్ ఈపేరు తెలియని ఆ గ్రాతం వినని వారంటూ ప్రస్తుతం మన దేశంలో ఎవరూ ఉండరు. చిన్న వయస్సులోనే గాయనిగా ఆరంగేట్రం చేసి అతి తక్కువ సమయంలో దేశ వ్యాప్తంగా అన్ని భాషల్లోనూ తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకుంది.ఎలాంటి కఠినమైన పాటకైనా తన గాత్రంతో ప్రాణం పోస్తూ మెలోడీ క్వీన్‌గా అభిమానులతో నిరాజనాలు అందుకుంటోంది. తనకు మరెవరు సాటిలేదని నిరూపించుకుంటోంది. అయితే శ్రేయా గోషాల్ ఈసారి పాటతో కాకుండా తన డ్రెస్సింగ్‌తో వార్తల్లో నిలిచింది. తాజాగా ముంబైలో అంబాని ఇంట అంబరాన్నంటేలా జరిగిన వివాహ వేడుకలో గాయని శ్రేయా గోషాల్ ఇతర సింగర్స్‌తో కలిసి ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంది.





# నిండుగా.. పొందికగా

బాలీవుడ్ హాట్ బ్యూటీ జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ని సంప్రదాయ దుస్తుల్లో కనిపిచడం అన్నది రేర్ గా కూడా జరగదు. అమ్మడు నిత్యం మోడ్రన్ గానే హైలైట్ అవుతుంది. ఇన్‌స్టా మొత్తం చెక్ చేస్తే ఆ తరహా ఫోటోలే కనిపిస్తాయి. సంప్రదాయ దుస్తుల్లో కనిపించడం అన్నది ఎక్కడో గానీ జరగదు.అలాంటి బ్యూటీని పట్టుకుని సంప్రదాయ దుస్తుల్లో ఊహించడం అన్నది అనవసరమైన ఆలోచనే. అయితే, అంబానీ ఇంట పెళ్లి కోసం ఎంత అందంగా ముస్తాబైందో తెలిస్తే స్టన్ అవ్వాల్సిందే. అమ్మడు సంప్రదాయ లెహంగా దుస్తుల్లో తళుకులీనిన వైనం చూస్తే మతి పోతుంది.ఇదిగో ఇక్కడ బ్రౌన్ కలర్ లెహంగాలో ఎంతో చూడ ముచ్చటగా ముస్తాబైంది. మెడలో అమ్మడు ధరించిన హారం..చెవులకు ధరించిన భుట్టలు..చేతికి వేసుకున్న కడియాలు ప్రతీది జాకీని ఎంతో అందంగా తీర్చిది ద్దాయి. ఒక్క క్షణం పాటు ఆమె శ్రీలంక బ్యూటీనా? ఇండియన్ బ్యూటీనా? అన్న సందేహం రాకమానదు. అంత అందంగా లెహంగా దుస్తుల్లో హైలైట్ అవుతుంది. ప్రస్తుతం ఈ ఫోటో అతర్జాలంలో వైరల్ గా మారింది.

# 100 రూపాయలకే సినిమా

క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థ నుంచి నిర్మాత రాకేష్ వర్రే నిర్మించిన చిత్రం 'పేక మేడలు'. వినోద్ కిషన్ హీరోగా, అనూష కృష్ణ హీరోయిన్‌గా నీలగిరి మామిళ్ల దర్శకత్వంలో వస్తున్న సినిమా ఇది. ఇటీవలే వైజాగ్, విజయవాడలో వేసిన స్పెషల్ షోస్‌లో పబ్లిక్ రెస్పాన్స్ చాలా వచ్చింది. ప్రతి ఒక్కరూ సినిమా చూసే విధంగా రూ100కే టికెట్లు రేట్లు ఉండడం సినిమాకి ప్లస్. ఈ సినిమాని తెలుగులో నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని రిలీజ్ చేస్తున్నారు. ఈ నెల 19న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా నిర్మాత డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ, 'ఈ సినిమా చూసి నచ్చి ఇంకా బాగా ప్రమోట్ చేయొచ్చు అనిపించింది. ఇలాంటి సినిమాని మంచిగా ప్రమోట్ చేసి ప్రేక్షకులు ముందు తీసుకెళ్తే ఇంకా పెద్ద విజయం అవుతుంది. పెద్ద సినిమాలు ఏ రేట్ పెట్టిన ప్రేక్షకులు థియేటర్‌కు వస్తారు కానీ చిన్న సినిమాలకి తక్కువ రేట్లు ఉంటే కానీ రారు. ఈ సినిమా కోసం టికెట్ రేట్లను రూ.100కు తగ్గించాం. పెద్ద సినిమాలతో పోటీ పడలేక చిన్న సినిమాలు ఇబ్బందులు పడుతున్నాయి. ప్రేక్షకులకు మంచి సినిమాని అందించే ప్రయత్నంలోనే విజయవాడ, వైజాగ్, హైదరాబాద్‌లో పలు ప్రదేశాల్లో పెయిడ్ ప్రీమియర్స్ 50 రూపాయలకే టికెట్ రేట్ పెట్టి ఎక్కువమంది సినిమా చూసేలాగా ప్లాన్ చేశాం. చూసిన ప్రతి ఒక్కరూ కూడా సినిమా బాగుందని ప్రశంసిస్తున్నారు' అని అన్నారు. 'పెయిడ్ ప్రీమియర్స్‌కి వస్తున్న రెస్పాన్స్ చూసి చాలా ఆనందంగా ఉంది. 'పేక మేడలు' టీమ్ అని గుర్తుపట్టి సినిమా గురించి చాలా పాజిటివ్‌గా చెబుతున్నారు. ధీరజ్ నాకు ముందు నుంచే పరిచయం ఉన్నప్పటికీ ఈ సినిమా చూసి నచ్చి, నేను రిలీజ్ చేస్తానని ముందుకు వచ్చారు. అదేవిధంగా మా సినిమాను సపోర్ట్ చేస్తున్న రానా దగ్గుబాటి, అడివి శేష్, విశ్వక్ సేన్‌కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.





# మాస్ బీట్‌తో మార్ ముంత..

రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ కాంబోలో రూపొందిన సెన్సేషనల్ హిట్ 'ఇస్మార్ట్ శంకర్' సినిమా థియేటర్లలో విడుదల కాకముందే మ్యూజికల్ హిట్ అయ్యింది. అలాగే ఈ డెడ్లీ కాంబినేషన్‌లో సెకెండ్ మూవీ ఆల్బమ్ కూడా విడుదలకు ముందే చార్ట్‌బస్టర్‌గా మారింది. 'ఇస్మార్ట్ శంకర్'కి సీక్వెల్ అయిన 'డబుల్ ఇస్మార్ట్' చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్న మణిశర్మ మరో మాస్-ఆపీలింగ్ చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను స్కోర్ చేశారు. 'ఫస్ట్ సింగిల్ 'స్టెప్పా మార్..'కి థంపింగ్ రెస్పాన్స్ వచ్చింది. మంగళవారం సినిమాలోని సెకెండ్ సింగిల్ 'మార్ ముంత చోడ్ చింత..' విడుదలైంది. కాసర్ల శ్యామ్ రాసిన లిరిక్స్ పెక్యూలర్‌గా ఉన్నాయి. హైదరాబాద్ యాసలో అద్భుతంగా ఆకట్టుకున్నాయి. ఇది దేశీ పార్టీ నెంబర్‌కి వైబ్‌ని యాడ్ చేస్తోంది. మణి శర్మ కంపోజిషన్ వెరీ నేటివ్ ఫోక్‌తో ఆకట్టుకుంది. బీట్స్ చాలా హైగా ఉన్నాయి. రాహుల్ సిప్లిగంజ్, ధనుంజన్ సీపాన, కీర్తన శర్మ త్రయం ఈ పాటకు వోకల్స్ అందించారు. వారి వోకల్స్ పాటలోని ఎనర్జీకి పెర్ఫెక్ట్‌గా మ్యాచ్ అయ్యాయి. రామ్ ఎనర్జీ నెక్స్ట్ లెవల్‌లో ఉంది. ఆయన డ్యాన్స్ కన్నుల పండువగా ఉంది. హుక్ స్టెప్ ఇన్‌స్టంట్‌గా పాపులర్ అయ్యింది. రామ్‌తో పాటు కాలు కదిపిన కావ్య థాపర్ ఈ పాటలో పెర్ఫెక్ట్ గ్లామర్‌ని యాడ్ చేశారు,

# రుణమాఫీ పథకాన్ని జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకాన్ని జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీపై బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని జిల్లాలో పటిష్ఠ అమలుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి 2 రెండు లక్షల వరకు అసలు వడ్డీ మాఫీ అవుతుందని అన్నారు. జిల్లాలో మొదటి విడతగా లక్ష లోపు పంట ఋణాలున్న 57,857 మంది రైతులకు రుణమాఫీ లబ్ది చేకూరుతుందన్నారు.రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని ఈ అంశం పట్ల రైతులలో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 12, డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ తెలిపారు. రైతు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం జమ చేసిన వెంటనే బ్యాంకులు లోన్ ఖాతా నుంచి సంబంధిత సొమ్మును రైతుల సేవింగ్స్ ఖాతాలోకి బదలాయింపు చేయాలని కలెక్టర్ అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకులు, డీసిసిబీ పూల్ కు వచ్చే రుణ మాఫీ సొమ్ము సంబంధిత రైతులకు చేరేలా సహకార వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. రుణమాఫీ ఫిర్యాదుల పరిష్కారానికి వ్యవసాయ విస్తరణ అధికారి మండల వ్యవసాయ అధికారి వారిగా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాల ఏర్పాటు పకడ్బందీగా చేపట్టాలన్నారు. సమస్యలు ఏఇఓ ఎంఏఓ ల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.రుణమాఫీకి సంబంధించి వచ్చే ప్రతి ఫిర్యాదు జాబితా రూపొందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. రుణమాఫీకి సంబంధించి జారీ చేసిన ఆదేశాలు క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేసి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా సజావుగా ప్రక్రియ జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల జిల్లా సహకార అధికారి ఖుర్షీద్ జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ ఇంచార్జ్ ఎల్డిఎం శివకుమార్ బ్యాంకర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెళ్లచెరువు మండల భవన నిర్మాణ కార్మికుల సమావేశం



**చింతలపాలెం/ మేళ్లచెరువు అక్షిత ప్రతినిధి**

మేళ్లచెరువు మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు లకావత్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ మేళ్లచెరువు మండలంలోని అన్ని రకాల భవన నిర్మాణ కార్మికులకు అన్ని విధాలుగా, అన్నివేళలా వారిని ఆదుకుంటామని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాలను అర్హులైన అందరికీఅందేలా ప్రయత్నం చేస్తానని ఈ సమావేశంలో తెలిపారు. త్వరలోనే మేళ్లచెరువు మండలంలోని రామాపురం ,వేపల మాదారం, మేళ్లచెరువు గ్రామాలకు కమిటీలు తెలిపారు. 60 సంవత్సరములు దాటిన కార్మికులకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల చదువుకునే పిల్లలకు స్కాలర్షిప్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అలాగే ప్రతి కార్మికుడు సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలని, చేసుకోని ఎడల ఏ పథకాలు వర్తించవని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు మండల కార్యదర్శి ధరావత్ శీను, మహిళా సంఘంమండల కన్వీనర్ బాణావతి పార్వతి. భూక్య తిరుపతి, గంగరాజు, సైదులు, ఠాగూర్, నాగరాజు, రాము, నాగు, నరసింహారావు, శ్రీను,రామకృష్ణ, ఇమాము, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు పంపిని



**చింతలపాలెం/ మేళ్లచెరువు అక్షిత ప్రతినిధి**

మెళ్లచెరువు మండలం రామపురం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి విద్యార్థులుకు పాఠ్యపుస్తకాలు బ్యాగులు అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జువారి సిమెంట్ పరిశ్రమ హెడ్ పద్మ సింగ్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీవిద్య వ్యవస్థలో విద్యార్థులకు సరైన వసతి సదుపాయాలు కల్పించే బాధ్యత సి ఎస్ ఆర్ కార్యక్రమం ద్వారా తమ కంపెనీ తీసుకొని విద్యాలయాలకు సరైన తోడ్పాటు అందిస్తుందని నేటి విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని కఠోర దీక్షగా భావించి మంచి స్థాయికి ఎదిగితే రేపటి మంచి సమాజం ఏర్పడుతుంది దానికోసం విద్యాలయాలు పరిశ్రమలు కలిసి పనిచేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి రాములు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు ఎంతోకాలంగా సరైన వసతి సదుపాయాలను అందిస్తున్న జువారి సిమెంట్ వారికి ధన్యవాదాలు తెలుపుతూ విద్యార్థులు కూడా సేవాభావాన్ని కలిగి ఉండాలని పేర్కొన్నారు.

# డబల్ ఇండ్లలో కరెంటు మంచినీరు రోడ్లు వసతులు లేక ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లో వి సి కె పార్టీ




ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు కల్పించడంలొ గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైనందున ఇప్పుడున్న ప్రభుత్వం తక్షణమే స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని గురువారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో పాల్గొన్న వి సి కె పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు. అక్కి దాసరి రవీంద్రబాబు.గత ప్రభుత్వము డబుల్ బెడ్ రూమ్ లో నిర్మించి పేదలకు అందివ్వడం జరిగింది. కానీ మౌలిక సదుపాయాలు కల్పించడం లో విఫలమైందని అన్నారు.అక్కడ నివసిస్తున్నటువంటి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ముఖ్యమంత్రి , రేవంత్ రెడ్డి స్పందించి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి సి కె పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అక్కి దాసరి రవీంద్రబాబు సిపిఎం పార్టీ నాయకులు లబ్ధిదారులు సంఖ్యలో పాల్గొన్నారు.



# జర్నలిస్టుల రైల్వే రాయితీ పు:నరుద్ధరణ పై ఎంపీ రేణుకా చౌదరికి ఐజేయు వినతి



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

జర్నలిస్టులకు గతంలో ఉన్న రైల్వే రాయితీ సౌకర్యాన్ని పున:రుద్ధరించాలని టి యు డబ్ల్యూ జేఐజేయు ఆధ్వర్యంలో గురువారం రాజ్యసభ సభ్యురాలు కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరికి వినతి పత్రాన్ని అందజేశారు. కోవిడ్ కి ముందు దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల కుటుంబ సభ్యుల కు రైల్వే ఛార్జీలో 50 శాతం రాయితీ ఉండేదని కోవిడ్ అనంతరం ఆ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం నిలిపి వేసిందని టీ యూ డబ్ల్యూ జే ఐజేయు జిల్లా నాయకులు రేణుకా చౌదరికి విన్నవించారు. త్వరలో జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఈ విషయంపై రాజ్యసభలో మాట్లాడి కేంద్రంపై వత్తిడి తీసుకొచ్చి రైల్వేచార్జిలో జర్నలిస్టు కుటుంబ సభ్యులకి 50 శాతం రాయితీ ని పునరుద్ధరింపజేసేందుకు కేంద్రం పై వత్తిడి తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ జేఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు జిల్లా నాయకులు నలజాల వెంకటరావు జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ టియూడబ్ల్యుజే నగర అధ్యక్షులు మైసా పాపరావు కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు ఏలూరి వేణుగోపాల్ జి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామం నుంచి పోన్నెకల్లు గ్రామంలోని రైతు వేదిక వరకు రైతు రుణమాఫీ సందర్భంగా నిర్వహించిన ట్రాక్టర్ ర్యాలీలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు వీడియో కాన్ఫరెన్స్ కి హాజరై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవెన్యూ శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాస రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు, టపాసులు కాల్చి ఘనంగా సంబరాలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ది రైతు పక్షపాత ప్రభుత్వమని రైతుల కళ్లల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రూ.2 లక్షల రుణమాఫీ చేయడం పై హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏక కాలంలో రెండు లక్షల రూపాయలు రైతు రుణామాఫి కి కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుందన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి

## రెండు లక్షల రుణమాఫీతో రైతుల కళ్ళలో ఆనందం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి



**కోదాడ అక్షిత ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తం పద్మావతి రెడ్డి అన్నారు గురువారం మోతే మండలంలో రైతు రుణమాఫీ నిధులు విడుదల సందర్భంగా ఆమె పాల్గొని రెండు లక్షల రుణమాఫీ సంబరాలు ఘనంగా నిర్వహించి మాట్లాడారు కాంగ్రెస్



ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతుల సంక్షేమం కోసం అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు అనంతరం మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ తో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నృత్య పోటీలో పంజాల హాసిని ప్రతిభ



**తాడ్వాయి, అక్షిత ప్రతిని**

నృత్య పోటీలలో పంజాల హాసిని ప్రతిభ కనబర్చి ఉంది.వెంకటాపూర్ మండలం లోని లక్ష్మీ దేవి పేటకు చెందిన హాసిని హన్మకొండ లో ఇంటర్ మిడియట్ చదువుతుంది.ఈ నేల 13 నా విశాఖపట్నం కళాభారతి అడీటోరింయడంలలో జరగిన నృత్య రవళి 35 వ ఆల్ ఇండియా లేవల్ డాన్స్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్నారు వరంగల్ ఎన్సీ కళాక్షేత్రంలో కూచిపూడి జానపద నృత్యం నేర్చుకున్నారు ఈ విద్యార్థి సినియర్ విభాగం నుంచి పోటి చేసి జానపదంలో మొదటి బహుమతి శాస్త్రీయ విభాగం లో రెండోవ బహుమతి సిని క్లాసికల్ విభాగం లో మూడవ బహుమతి సాధించారు పలువురు హాసిని కి అభినందనలు తెలిపారు అనంతరం ప్రశంసల పత్రాలు అందజేశారు.

# కుత్బుల్లాపూర్ లో ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిందని జోరుగా సంబరాలు..

మేడ్చల్, అక్షిత బ్యూరో : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేరుస్తుందని, అందులో భాగంగానే రైతు రుణమాఫీ చేసిందనీ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ప్రతిక్షణం ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ప్రజల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం గాజులరామారం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ హామీని నెరవేర్చిందని, రూపాయి రూపాయి పోగేసి..ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీని అమలు చేస్తున్నామని తెలిపారు. ఒకేసారి 31వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫి చేసి దేశంలోని సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారని అన్నారు. తొలి విడత రైతు రుణమాఫీతో 11 లక్షల 50 వేల మందికి లబ్ది చేకూరుతుందని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులంతా కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన, అమలుచేస్తున్న అన్ని కార్యక్రమాలని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపిచ్చారు.ఈ కార్యక్రమంలో టి.లక్ష్మారెడ్డి, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, బొబ్బ రంగారావు, బుచ్చిరెడ్డి, రషీద్ బేగ్, మోతె శ్రీనివాస్ యాదవ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు..



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 19 జులై 2024 పేజీలు : 8

## విద్యార్థుల మనసు చూరగొన్నప్పుడే గుర్తింపు



వార్త 8లో

# రుణ మాఫీ చారిత్రాత్మకం

**481.63 కోట్లు రైతుల ఖాతాల్లోకి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



వార్త 3లో



## మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో వన మహోత్సవం

వార్త 8లో



## మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్కు అందజేసిన సిపి

వార్త 8లో

## రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



**చేర్యాల,జులై 18 అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని చేసిన సందర్భంగా, గురువారం చేర్యాల అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, కౌన్సిలర్లు చెవిటి లింగం, ముస్త్యాల తార యాదగిరి, ఆడెపు నరేందర్, నాయకులు ఆడేపు చంద్రయ్య, పూర్మ ఆగంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 453 కోట్లతో 83 వేల మందికి జమ

**కలెక్టర్ నారాయణ రెడ్డి**

వార్త 2లో



లక్ష రూపాయల లోపు పంట రుణాలు పొందిన రైతులందరి రుణమాఫీ మొత్తం వారి ఖాతాలలో జమ చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి బ్యాంకర్లతో కోరారు. గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీకి సంబంధించి ఈనెల 15న జీవో జారీ చేయడం జరిగిందని, 2 లక్షల రూపాయల వరకు పంట రుణాలు పొందిన రైతుల రుణాలు మాఫీ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సాక్షిగా మాట ప్రకారం రుణమాఫీ చేశాం : ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వార్త 8లో

# 453 కోట్లతో 83 వేల మందికి జమ

## కలెక్టర్ నారాయణ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

లక్ష రూపాయల లోపు పంట రుణాలు పొందిన రైతులందరి రుణమాఫీ మొత్తం వారి ఖాతాలలో జమ చేయాలని జిల్లా కలెక్టర్



సి.నారాయణరెడ్డి బ్యాంకర్లతో కోరారు.గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీకి సంబంధించి ఈనెల 15న జీవో జారీ చేయడం జరిగిందని, 2 లక్షల రూపాయల వరకు పంట రుణాలు పొందిన రైతుల రుణాలు మాఫీ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఇందులో భాగంగా ముందుగా గురు, శుక్రవారాలలో లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతుల ఖాతాలలో పంట రుణమాఫీ మొత్తం జమ చేసేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నదని తెలిపారు. అందువల్ల బ్యాంకర్లు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సోమవారంలోపు లక్ష రూపాయల లోపు పంట రుణాలు తీసుకొన్న రైతులందరి రుణాలను మాఫీ చేయాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో రుణమాఫీ మొత్తాన్ని ఇతర లోన్లకు జమ చేయకూడదని ఆయన అన్నారు. అలాగే రుణమాఫీకి సంబంధించి ఏదైనా సాంకేతిక సమస్యలతో రైతులు బ్యాంకులకు వచ్చినప్పుడు వారికి సహాయం చేయాలని, ఇందుకుగాను అన్ని బ్యాంకులలో నోడల్ అధికారులను నియమించాలని చెప్పారు. సోమవారం నాటికి లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేయడంతో పాటు, రుణమాఫీ పొందిన రైతులందరికీ తిరిగి బ్యాంకు రుణాలను రెన్యువల్ చేయాలని ఆదేశించారు. వచ్చే సోమవారం నుండి వారం రోజులపాటు “రుణాల రెన్యువల్ డ్రైవ్” నిర్వహించాల్సిందిగా ఆయన ఆదేశించారు.పంట రుణమాఫీకి సంబంధించి సమస్యలను పరిష్కరించేందుకుగాను జిల్లా స్థాయిలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా రైతులు వారి పంట రుణాలకు సంబంధించి ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్ 7288800023 కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం తో పాటు, సహాయ సంచాలకులు,మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సైతం ఫిర్యాదుల పరిష్కారం కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ కూడా రైతులు రుణమాఫీకి సంబంధించిన సమస్యలను వారి దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారుజిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ మాట్లాడుతూ లక్ష రూపాయల లోపు పంట రుణాలు పొందిన రైతులు జిల్లాలో 83,000 మంది ఉన్నారని, ఇందుకుగాను ప్రభుత్వం 453 కోట్ల రూపాయలు ఒకేసారి వారి ఖాతాలలో జమ చేయనున్నట్లు ఆయన తెలిపారు. రుణాలు పొందిన రైతుల జాబితాను ఇదివరకే బ్యాంకులకు పంపించడం జరిగిందని, మండల వ్యవసాయ అధికారుల ద్వారా రైతులందరికీ గ్రామాలలో సమాచారాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు.అనంతరం బ్యాంకుల అనుసంధానంతో అమలు చేసే యూనిట్ల గ్రౌండింగ్ పై సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎల్డీఎం శ్రామిక్ మాట్లాడుతూ 2023- 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాలలో 6479 కోట్ల రూపాయల రుణాల లక్ష్యానికి గాను, 7417 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చి 115 శాతాన్ని లక్ష్యాలను సాధించడం జరిగిందని, ప్రత్యేకించి పంట రుణాల కింద 95% రుణాల లక్ష్యాలను సాధించామని, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ కింద 300 శాతం లక్ష్యాలుసాధించామని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రాధాన్యత, ప్రాధానయేతర రంగాలలో 200 శాతం లక్ష్యాలను సాధించామని వెల్లడించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి బ్యాంకర్లు ఇస్తున్న సహకారం పట్ల అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఎంఎస్ ఎం ఈ రంగంలో 300 శాతం లక్ష్యాలను సాధించడం పట్ల కూడా ఆయన బ్యాంకర్లను అభినందిస్తూ ఇదే ఒరవడిని భవిష్యత్తులో సైతం కొనసాగించాలని చెప్పారు. ప్రత్యేకించి స్వయం సహాయక మహిళా సంఘాలకు




బ్యాంకుల అనుసంధానంతో ఇచ్చే రుణాలలో నల్గొండ జిల్లాలో 260 కోట్ల రూపాయల రుణాలను ఇచ్చి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండడం పట్ల ఆయన అభినందించారు. బ్యాంకుల ద్వారా ఆయా పథకాల కింద ప్రత్యేకించి ఆర్థిక చేయూత కింద సబ్సిడీ పొంది ఇంకా యూనిట్లు గ్రౌండ్ చేయని లబ్ధిదారుల జాబితాను తయారు చేసి ఆ జాబితా ఆధారంగా గ్రామాలకు వెళ్లి యూనిట్లు గ్రౌండ్ అయ్యేవిధంగా సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో బ్యాంకర్లు సైతం దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఆగస్టు మొదటి వారం నాటికి సబ్సిడీ పొందిన లబ్ధిదారులందరూ యూనిట్లు పొందే విధంగా చూడాలని, ఒకవేళ ఎవరైనా లబ్దిదారు సహకరించనట్లైతే రెవెన్యూ రికవరీ చట్టం కింద సబ్సిడీ మొత్తాన్ని తిరిగి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకర్లువైద్య ,ఆరోగ్యం,విద్య రంగాలలో సామాజిక బాధ్యత కింద సహకారం అందించాలని, ఇందులో భాగంగా ఆసుపత్రులు, విద్యాసంస్థల నిర్వహణకు ముందుకు రావాల్సిందిగా జిల్లా కలెక్టర్ కోరారు. ఈ విషయమై ప్రతి బ్యాంకు ఆసుపత్రి లేదా ఒక విద్యాసంస్థను దత్తత తీసుకొని నిర్వహణ చేసేలా ప్రణాళిక రూపొందించాలని, వారంలో అన్ని బ్యాంకుల ద్వారా సిఎస్ఆర్ కింద చేపట్టే పనుల జాబితా రూపొందించి పని ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ఎల్డిఎం శ్రామిక్ ను ఆదేశించారు. డిఆర్డిఓ నాగిరెడ్డి , ఎస్బిఐ రీజినల్ మేనేజర్ ఆలీముద్దీన్, నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్, ఆర్బిఐ ఏజీఎం సాయి తేజ రెడ్డి మాట్లాడారు.అనంతరం జిల్లా కలెక్టర్ 15811.91 కోట్ల రూపాయల అంచనాలతో రూపొందించిన 2024- 25 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు.ఈ సమావేశానికి వివిధ బ్యాంకుల నియంత్రణ అధికారులు, కో-ఆర్డినేటర్లు, ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు.



# ప్రజాపాలన సేవ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా పాలన సేవ కేంద్రాల గురించి అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు తెలియజేయాలి

రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్పిజి కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ ను ప్రజా పాలన సేవ కేంద్రాలకు తీసుకొని రావాలి

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్


సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో కలెక్టరేట్లో ప్రజాసేవకేంద్రం ప్రారంభం

కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రజా పాలన 6 గ్యారంటీల్లో భాగంగా గృహ జ్యోతి మరియు మహాలక్ష్మి పథకాలు రాని దరఖాస్తుదారుల డేటా సవరణ( కరెక్షన్ ) కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోని లబ్ధి పొందాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.గురువారం హైదరాబాద్ కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలన ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మి ద్వారా అమలవుతున్న రూ 500 కే గ్యాస్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా స్కీముల కోసం దరఖాస్తు చేసుకున్న రాని వారు డేటా సవరణ కోసం ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి డేటా సవరణ చేసుకొని లబ్ధి పొందాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజా పాలన సేవ కేంద్రాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. డేటా సవరణ కోసం వెళ్లే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్పిజి కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తీసుకువెళ్లాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ వెంకటాచారి, ఈడియం రజిత పాల్గొన్నారు



# రుణ మాఫీ చారిత్రాత్మకం



## 481.63 కోట్లు రైతుల ఖాతాల్లోకి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ఒకేసారి 31 వేల కోట్ల రూపాయలు రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిన రాష్ట్రం దేశంలో ఏదీ లేదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల లోపు బ్యాంకు రుణాలు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో మొదటి విడత లక్ష రూపాయల లోపు రుణాల నిధుల విడుదల సందర్భంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైతు వేదికలో నిధుల విడుదల కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నల్గొండ జిల్లా కేంద్రంలో ఎం ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి ఆయా జిల్లాలోని రైతులతో రుణమాఫీపై ముఖాముఖి మాట్లాడారు. నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలానికి చెందిన రాజు అనే రైతుతో సైతం రాష్ట్ర ముఖ్యమంత్రి రుణమాఫీపై మాట్లాడారు

ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ సందర్భంగా నిర్వహిస్తున్న సదస్సులో భాగంగా 5 కిలోమీటర్ల మేర నల్గొండ జిల్లా కేంద్రంలో ర్యాలీ తీయడం జరిగిందని, తనే స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ వేదిక వద్దకు రాగా, వేలాది మంది రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారని తెలిపారు. రైతు రుణమాఫీ ద్వారా నల్గొండ జిల్లాలో 83121 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో 78,757 కుటుంబాలకు రుణమాఫీ జరిగిందని, 481.63 కోట్ల రూపాయలు  ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం నల్గొండ జిల్లాకు కేటాయించిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం 31 వేల కోట్ల రూపాయల  రైతుల రుణాలు మాఫీ చేయడం దేశ చరిత్రలో కనివిని ఎరుగని  రీతిలో చేసిన సాహసోపేత కార్యక్రమం అన్నారు. రైతులు అప్పులపాలు కాకూడదన్న ఉద్దేశంతోనే రుణమాఫీ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. పేదవాడికి, ఆపదలో ఉన్న వాడికి ,ప్రజలకు ఎల్లప్పుడూ తను అండగా ఉంటానని, రుణ మాఫీ కింద అత్యధికంగా నల్గొండ జిల్లాకు 481.63 కోట్ల రూపాయలు రాష్ట్రంలోనే అత్యధికంగా ఎక్కువ మొత్తంలో నిధులు వచ్చింది నల్గొండ జిల్లాకే నని, రాబోయే రోజులలో వివిధ పథకాల కింద మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చి జిల్లా ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. రుణమాఫీకి సంబంధించి రైతుల ఖాతాలలో నిధులు జమ కాకపోయినా, లేదా ఎవరైనా బ్యాంకరు పాత బాకీ



కింద జమ చేసుకున్న నేరుగా తనకు గాని, జిల్లా కలెక్టర్ కు గాని ఫోన్ చేయవచ్చని మంత్రి వెల్లడించారు. మరో వారం రోజుల్లో లక్షన్నర లోపు రుణాలు ఉన్న వారి రైతుల రుణాలు మాఫీ అయితాయని,, ఆ తర్వాత వారంలో 2 లక్షల వరకు రుణాలు ఉన్న రైతుల రుణమాఫీ చేయడం జరుగుతుందని, ఆగస్టు చివరినాటికి రెండు లక్షల  లోపు రుణాలు ఉన్న రైతులందరి రుణాలను మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన ,తరగతి గదుల నిర్మాణం వంటి వాటికీ 60 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, అన్ని పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణకు సమాలోచన చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.ఎస్ ఎల్ బిసి సొరంగం , బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పూర్తి కోసం గ్రీన్ ఛానల్ లో నిధులను పెట్టించి 26 నెలల్లో పనులు పూర్తిచేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని మంత్రి వెల్లడించారు.జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు పంట రుణాల మాఫీలో భాగంగా లక్ష రూపాయల లోపు రుణాలు ఉన్న రైతులందరికీ ఈరోజే వారి బ్యాంకు ఖాతాలలో నిధులు జమ అవుతాయని తెలిపారు. ఈ విషయమై గురువారం ఉదయమే బ్యాంకర్లతో సమావేశం నిర్వహించడం జరిగిందని, లక్ష వరకు రుణమాఫీ ఖాతాలలో జమ చేయాలని ఎట్టి పరిస్థితులలో రైతు రుణమాఫీ నిధులను ఇతర లోన్లకు పట్టుకోవద్దని స్పష్టం చేశామని, నేరుగా రైతుల ఖాతాలోనే వేయాలని, రైతులను ఇబ్బందులు పెట్టవద్దని కోరినట్లు తెలిపారు. ఏదైనా సాంకేతిక సమస్య వల్ల రైతుల ఖాతాలలో నిధులు జమ కానట్లయితే జిల్లా స్థాయిలో ఐదు మంది అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని ,ఆ సెల్ లో ఏర్పాటు చేసిన సెల్ ఫోన్ నెంబర్ 7288800023 నంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు. వచ్చే సోమవారం నుండి వారం రోజులపాటు రుణమాఫీ పొందిన రైతుల రుణాలను రెన్యువల్ చేసే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని బ్యాంకర్లతో కోరినట్లు ఆయన వెల్లడించారు .అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్  బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసి ,మార్కెట్ కమిటీ చైర్మన్,ఇతర  ప్రజా ప్రతినిధులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, వ్యవసాయ అధికారులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.




# సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్ఫూర్తిని అందించాలి








**కోదాడ అక్షిత ప్రతినిధి**

జూనియర్ కాలేజీలలో కొత్తగా చేరే జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు మార్గదర్శనం వహించి, వారితో స్నేహభావం తో మెలగాలని కోదాడ ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజీ లో గురువారం జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు వెల్కమ్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా కాలేజీ లో చేరే విద్యార్థుల్లో కాలేజీ పట్ల వున్న భయాందోళన లు తొలగించేందుకు, వారు కాలేజీ వాతావరణానికి అలవాటు పడేందుకు వెల్కమ్ పార్టీలు ఉపయోగపడతాయన్నారు.  సీనియర్ విద్యార్థులు జూనియర్స్ కు విద్యా స్ఫూర్తిని అందించాలని, జూనియర్ విద్యార్థులు సీనియర్ల సలహాలు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని కోరారు. సీనియర్, జూనియర్ విద్యార్థులు పరస్పరం సహకారం అందించుకొని కాలేజ్ కు మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం కాలేజ్ కు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల రావు, వైస్ ప్రిన్సిపల్ జీ వీ, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.



# దేశ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయం

## -రుణమాఫీతో రైతుల్లో ఆనందోత్సవాలు
## -బృహత్తర కార్యక్రమాలన్ని కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
## -జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్
## -ఇది సవర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహమ్మద్ జావేద్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయమని డిసిసి అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ సందర్భంగా బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సంబరాలు నిర్వహించారు. అందులో భాగంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ఇచ్చిన మాట నెరవేరుస్తుందని మరో మారు నిరూపించిందని తెలిపారు. 10 సంవత్సరాలు రాష్ట్రంలో అధికారం చలాయించిన బీఆర్ఎస్ కనీసం లక్ష రూపాయల రుణమాఫీ చేయకుండా ధనికంగా ఉన్న రాష్ట్రాన్ని 7లక్షల కొట్ల రూపాయల అప్పుల పాలు చేసిందని విమర్శించారు. అప్పుల్లో ఉన్నా కూడా ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గారెంటీలను అమలు చేస్తూ రైతు రుణమాఫీ చేయడం ప్రజా ప్రభుత్వం లక్షణం కాదా అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నే దేశవ్యాప్తంగా 71 కోట్ల రైతు రుణమాఫీ చేసిన చరిత్ర ఉందని అలాంటిది చిన్న రాష్ట్రం అయిన తెలంగాణ లో 31 కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేయడం చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని ప్రతిపక్షాలు అభినందించాల్సింది పోయి ప్రభుత్వం పై అక్కరకు రాని విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. దేశానికి స్వాతంత్రం తేవడం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయడం, రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేయడం చూస్తుంటే బృహత్తర కార్యక్రమాలన్నీ ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని దీమా వ్యక్తం చేశారు. ఇంతటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన, రాహుల్ గాంధీ కి సోనియా గాంధీకి మల్లిఖార్జున్ ఖర్గెకు డైనమిక్ లీడర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మాత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రజా ప్రతినిధులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ రైతు రుణమాఫీని సువర్ణ అక్షరాలతో లిఖించదగిన విషయమని అన్నారు. ఇది కచ్చితంగా ప్రజా ప్రభుత్వమని రైతు సాధించిన విజయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల్లో హర్షత్ రేఖాల వ్యక్తం అవుతున్నాయని రైతులు సంబరాలు చేసుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఒక కార్యక్రమం తర్వాత ఒక కార్యక్రమం చేసుకుంటూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు దిశగా కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పన ఉద్యోగ కల్పన క్యాలెండర్ విడుదల వంటి కార్యక్రమాలు రానున్న రోజుల్లో నెరవేర్చబోతున్నట్లు స్పష్టం చేశారు. రైతు రుణమాఫీకి శ్రమించిన ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్ తాళ్లూరి హనుమంతరావు బెడద సత్యనారాయణ పాషా గజ్జి సూర్యనారాయణ బాణాల లక్ష్మణ్ ప్రతిభారెడ్డి జ్యోతి భవాని పర్వత శ్రీను బీరెడ్డీ రమేష్ కిలారి అనిల్ ఏలూరి రవికుమార్ బోజెడ్ల సత్యనారయణ ముజాహిద్దిన్ వాసీమ్ అశ్వంత్ మునగాల కాంతారావు,భూక్యా సురేష్ నాయక్ బదేమియా అమరనేని బాబురావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో రైతుల సంబరాలు

### సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### కాంగ్రెస్ శ్రేణులు, రైతులు





**మాడుగులపల్లి అక్షిత ప్రతినిధి:**

మండల కేంద్రంలో గురువారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సైదులు రైతులు కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు, గడ్డం వేణుగోపాల్ రెడ్డి లు కలిసి మాట్లాడుతూ ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. అనంతరం మండలంలోని చిరుమర్తి గ్రామం వ్యవసాయ అధికారి సైదా నాయక్ ఆధ్వర్యంలో రైతు వేదికలో జరిగిన ముఖ్యమంత్రి సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్లో విన్నారు రైతులు ఎడ్లబండి తో ర్యాలీ గ్రామంలో టపాకాయలు కాలుస్తూ సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ లావణ్య మాజీ సర్పంచ్ మంగ యాదయ్య, మునుగోటి యాదగిరి, పుల్లెంల నరసింహ, తల్లమల్ల సతీష్ ,గడ్డం పురుషోత్తంరెడ్డి ,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, వడ్డే సైదిరెడ్డి , ఎరుకల వెంకన్న, సైదా నాయక్ ,ఎరుకల వెంకన్నగౌడ్, నరేష్, కరణం రాకేష్, తదితరులు పాల్గొన్నరూ.

# కాపుగల్లు రైతు వేదికలో ఘనంగా రైతు రుణమాఫీ సంబురాలు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తుందని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పలువురు నాయకులు అన్నారు. గురువారం కోదాడ మండలం కాపుగల్లు రైతు వేదికలో రెండు లక్షల రుణమాఫీ సంబరాలు ఘనంగా నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతుల సంక్షేమం కోసం అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. ఈ సందర్భంగా 3366 మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ జరిగిందని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రారంభించిన రైతు రుణమాఫీ వేడుకలను ఎల్ఈడి టీవీలో తిలకించి ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాపుగల్లు పిఏసిఎస్ చైర్మన్ నంబూరి సూర్యం మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మందలపు కృష్ణకుమారి కోదాడ పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి చిమిర్యాల పిఏసిఎస్ చైర్మన్ కొత్త రఘుపతి ఎర్రవరం పిఏసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు అమరనేని వెంకటేశ్వరరావు ఇర్ల సీతారాం రెడ్డి వెంకటాచారి రామారావు కాపుగల్లు గ్రామ శాఖ అధ్యక్షుడు కాసాని రామారావు మల్లెల బ్రహ్మయ్య ముత్తవరపు వీరయ్య కోప్పూరి నరసింహారావు మాలోతు సైదా నాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారుల ఉజ్వల భవిష్యత్ కు తొలి మెట్టు అంగన్వాడీ కేంద్రాలు

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

చిన్నారుల బంగారు భవిష్యత్ కు మొదటి మెట్టు అంగన్వాడీ కేంద్రాలు అని, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించి, రెండవ సంవత్సరం నుండి ఐదవ సంవత్సరాల వయస్సు వున్న పిల్లలందర్నీ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ తల్లిదండ్రులను కోరారు. అమ్మ ఒడి అంగన్వాడీ బాట కార్యక్రమంను గానుగబండ గ్రామం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామం లో అవగాహన ర్యాలీని నిర్వహించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారం తో పాటు, ఆట పాటల తో చదువు కూడ చెప్పుచున్నామని ఆమె అన్నారు. గర్భిణులు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న పౌష్టికాహారం తో పాటు అంగన్వాడీలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె లబ్దిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా వైద్యులు డాక్టర్ శృతి ఏఎన్ఎం రాంబాయి, గ్రామ పంచాయితి బిల్ కలెక్టరు రాము, అంగన్వాడీ టీచర్లు అమరారపు సత్యవతి, జంగం అనిత, ఆశా వర్కర్స్ గోదుముల మాదవి, ఆయాలు గోవిందమ్మ, నాగమణి, గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వ్యక్తిత్వ వికాసానికి శిక్షణ






## విద్యార్థులకు భవితకుచాలా అవసరం

## - ప్రదానోపాధ్యాయురాలు విజయకుమారి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోనిజిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కు చెందిన సర్టిఫైడ్ ట్రైనర్ ప్రముఖ వాస్తు సిద్దాంతి మామిడి సత్యనారాయణచే శిక్షణ తరగతులను నిర్వహింపజేసి, విద్యార్థులు ఉన్నత స్థానాన్ని చేరుకోవడానికి చదువుతో పాటుగా విలువలతో కూడిన జీవనాన్ని కొనసాగించడానికి వారి భవిష్యత్తుకు కావాల్సిన బాటలు వేసుకోవడానికి ఇలాంటి శిక్షణ తరగతులు ప్రతి విద్యార్థినికి ఎంత గానో అవసరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ట్రైనర్ మామిడి సత్యనారాయణ మాట్లాడుతూ, ఇంపాక్ట్ ఫౌండేషన్ అదినేత గంపా నాగేశ్వర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుచున్న పేద విద్యార్థినులను తీర్చి దిద్దడానికి మాలాంటి వారిని ఎంతో మందిని తయారు చేశారని, ఇలాంటి తరగతులను ఉచితముగా నిర్వహించటానికి ఇంపాక్ట్ సంస్థ ఎల్లవేళలా సిద్దంగా ఉంటుందని వారు తెలిపారు. ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులు, యువత లక్ష్యసాదన వైపు సాగుటకు తోడ్పడుచున్న గంపా నాగేశ్వర్ కి పలువురు అబినందనలు తెలిపారు. ఈ కార్యక్రమములో ఉపాద్యాయినులు కె. నాగలత, కె. రజిత, డి. సుకన్య, సునంద, కళమ్మ, అనిత మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పాశం గోపి కుటుంబానికి 5 లక్షలు ప్రమాద బీమా చెక్కును అందజేసిన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు



**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

పార్టీని భుజాలపై మోసే కార్యకర్తల పట్ల ముందు చూపు వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తున్న గొప్ప నాయకుడు ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు స్పష్టం చేశారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన అడవిదేవులపల్లి మండలంలోని జనసైనికుడు పాశం గోపి కుటుంబానికి 5 లక్షలు ప్రమాద బీమా చెక్కును వాలంటీర్ కోట్రా గోవర్ధన్ ద్వారా నాగబాబు చేతుల మీదుగా అందజేశారు.గురువారం హైదరాబాద్ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాగబాబు మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకునే పవన్ కళ్యాణ్ పార్టీ సభ్యత్వం తీసుకునే ప్రతి కార్యకర్తకు 5 లక్షల ప్రమాద బీమా కల్పించడం ద్వారా ఏదైనా అనుకోని పరిస్థితుల్లో కార్యకర్త మరణించినా ప్రమాదానికి గురైనా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందే విధంగా చేయూతనిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి నేమూరి శంకర్ గౌడ్,జనసేన నాయకులు సాగర్ ఆర్ కె నాయుడు,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగం,వీరమహిళ విభాగం అధ్యక్షురాలు కావ్య,ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జి శిరీష,మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి గోకుల రవీందర్ రెడ్డి,జనసైనికులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం....



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

ఎన్నికలో ఇచ్చిన హామీల ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్ట మొదటి సారిగా మహిళలకూ ఉచిత ప్రయాణం, రెండోదిగా ఉచిత కరెంటు బిల్లు గృహ జ్యోతి ఈ రోజు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణ మాఫీకి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి నంగునూర్ మండలం. నర్మెట్ట గ్రామంలో పాలాభి షేకం చేశారు.ముందు ముందు సామాన్య ప్రజల హామీలు కాంగ్రెస్ పార్టీ నెరవేస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి పేదోడి కి న్యాయం జరగాలంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారనే సాధ్యమన్నారు. తెలంగాణ మార్పు అంటే పేదోడి దగ్గరికి వచ్చిన ఫలితమే ఈరోజు నంగునూరు మండలం ఎంతోమంది రైతు కళ్ళల్లో ఆనందం వెలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మోత కానీ కనకయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంధ మల్ల యాదగిరి.రైతు కిసాన్ సెల్ కాంగ్రెస్పార్టీ మండల అధ్యక్షులు కొమ్మూరి రాజిరెడ్డి.దండ్ల పర్శరాములు. మంకల కనకయ్య.రాములు .బాలకిషన్.బోదాసు రాజు.మహేష్. శేఖర్.. బోదసు మల్లేశం.దాండ్ల శేఖర్. లక్ష్మణ్ కొమిర్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**చేర్యాల(కొమురవెల్లి)జులై 18 అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ ని అమలు చేసిన సందర్భంగా, గురువారం కొమురవెల్లి మండల కేంద్రంలో జనగాం డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన, గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు పర్యవేక్షణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 2లక్షల రుణమాఫీని అమలు చేసినందుకు గాను రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రానికి పాలాభిషేకం చేసి, బాణసంచా కాల్చి,స్విట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, అన్ని గ్రామల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గరిడేపల్లి లో దొంగల హల్ చల్



## తాళాలు వేసిన ఇండ్లలో చోరీ

## మధ్యాహ్నం రెక్కీ రాత్రి సమయంలో చోరీ

**గరిడేపల్లి అక్షిత న్యూస్**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజు రాత్రి జరిగిన వరస చోరీలలో రెండు ఇళ్లలో దొంగలు పడ్డారు. గరిడేపల్లి ఈట సైదులు అందించిన వివరాల ప్రకారం మహమ్మద్ ఖాజా మెయినుద్దీన్ అనునతను జడ్పీహెచ్ఎస్ స్కూల్ గడ్డిపల్లి నందు టీచర్ గా పని చేస్తూ గరిడేపల్లి లోని యడవెల్లి వెంకటరెడ్డి ఇంటిలో కిరాయికి ఉంటున్నారు. అయితే ఆయన మొహర్రం పండగ సంధర్భంగా తన సొంత ఊరు కోదాడ కు వెళ్ళగా బుధవారం రోజు అర్ధరాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వెళ్ళి బీరువా లోని తులంన్నర బంగారు వస్తువులు గోల్డ్ బ్రస్లెట్, చైన్ లాకెట్, చెవి దిద్దులు దొంగిలించుకొని వెళ్ళినారు అని మహమ్మద్ ఖాజా మెయినుద్దీన్ ఫిర్యాదు చేసినాడు. 2) యనమదల రామచందర్ రావు ఇంటిలో బుధవారం రోజు అర్ధరాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వెళ్ళి బీరువా లోని 1, 50, 000/- నగదు ను దొంగిలించుకొని వెళ్ళినారు. అని ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి ధర్యాప్తు చేయడం జరుగుతుంది అని యస్ ఐ ఈట సైదులు



తెలిపినారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానిత వ్యక్తులు కనిపించినట్టయితే 100 కు కాల్ చేయాలని తెలిపినారు. ప్రజలు ఎవరైనా ఊరు వెళ్లేవారు ఉంటే పోలీసులకు తెలియపరచి వెళ్ళవలసిందిగా ఎస్ ఐ ఈట సైదులు తెలిపినారు.

# గోపన్ పల్లి తాండ లో రూ.28.5 కోట్ల ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆరెకపూడిగాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి గోపన్ పల్లితాండ లో రూ.28.5 కోట్ల అంచనావ్యయం తో నిర్మించిన ఫ్లైఓవర్ పనులను ఈ రోజు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ,డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి, ఆర్ అండ్ బీ అధికారులు, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ఐటీ ప్రాంతాలు,రద్దీ ఉండే ప్రాంతాలలో చుట్టూ ప్రక్కల ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం ,ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని హంగులతో ,నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపట్టడం జరిగినది అని అన్నారు.ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం వలన గోపన్ పల్లి తాండ, తెల్లాపూర్, నల్లగండ్ల ప్రాంతాల్లోని ప్రజలకు ట్రాఫిక్ చిక్కులు తగ్గనున్నాయని అన్నారు. గోపన్ పల్లి తండా చౌరస్తా వద్ద వై ఆకారం లో ఫ్లై ఓవర్ ను నిర్మించడం జరిగినది అని గౌలిదొడ్డి నుండి వన్ వే ట్రాఫిక్ తరహాలో గౌలి దొడ్డి నుండి నల్లగండ్ల వైపు 430 మీటర్లు పొడవు మరియు గౌలిదొడ్డి నుండి తెల్లాపూర్ వైపు550 మీటర్ల పొడవు గల మొత్తం 16 నెంబర్స్ స్పాన్స్ తో ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టడం జరిగినది కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి తెలియచేసారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ఇప్పటికే ప్రధాన ట్రాఫిక్ సమస్యలు ఉన్న ప్రదేశాల్లో ఫ్లైఓవర్లు, అండర్ పాసులు నిర్మించి



తీవ్రమైన ట్రాఫిక్ సమస్యల నుంచి ప్రజలకు విముక్తి చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ట్రాఫిక్ సమస్యలు లేకుండా సాఫీగా వెళ్లే విధంగా పలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రస్తుత ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో భాగంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, భద్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ శ్రీ రజినీకాంత్ రెడ్డి, ఆర్ అండ్ బీ అధికారులు డీఈ సీతారామయ్య , ఏ ఈ అజయ్ కుమార్ , జిహెచ్ఎంసి అధికారులు ఈ ఈ శ్రీనివాస్, డిఈ స్ట్రీట్ లైట్స్ మల్లికార్జున్, ఏ ఎం ఓ హెచ్ నగేష్ నాయక్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు శేఖర్, ప్రభాకర్, ప్రకాశ్, శ్రీరాములు, రమేష్,రాజు, నర్సింగ్ నాయక్, నరేష్, స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్యారంటీల అమలుకు మళ్లీ దరఖాస్తుల స్వీకరణ ..ఎంపిడిఓ శర్మ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ మండలంలో 28 డిసెంబర్ 2023 నుండి 6 జనవరి 2024 వరకు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో గృహజ్యోతి పథకం ఉచిత విద్యుత్తు 200 యూనిట్లకు, మహాలక్ష్మి పథకం గ్యాస్ సబ్సిడీ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు అర్హత కలిగి ఉండి మంజూరి కాని వాళ్లు జిరాక్స్ పేపర్లు తీసుకొని స్థానిక మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన సేవ కేంద్రంలో మంజూరి కొరకు ఎడిట్ చేయించుకోవాలని ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ గురువారం కోరారు. గృహజ్యోతి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు మంజూరి కొరకు ప్రజాపాలన దరఖాస్తు రసీదు, రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన ఆధార్ కార్డు, రేషన్ కార్డు,చివరి నెల కరెంట్ బిల్లు,మహాలక్ష్మి పథకం గ్యాస్ రూ.500 సబ్సిడీ మంజూరి కొరకు ప్రజాపాలన దరఖాస్తు రసీదు రసీదు, రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఎల్పీజీ ఐడి నంబరు ఉన్న గ్యాస్ పాసు పుస్తకం జిరాక్స్ వివరాలతో పాటు దరఖాస్తుదారుడు మొబైల్ తీసుకురావాలని ఆ మొబైల్ కు ఓటిపి వస్తుందన్నారు. ఓటిపి నంబర్ ద్వారా ప్రజాపాలన పోర్టల్ లో దరఖాస్తు చేసుకున్న పథకం మంజూరీ కొరకు వివరాలు ఎడిట్ చేసి అప్లోడ్ చేయబడుతుందన్నారు.

# ఉమామహేశ్వర భజన బృందానికి శాలువాలు బహుకరణ

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

చింతలపాలెం మండల కేంద్రంలోని ఉమామహేశ్వర దేవస్థానంలో తొలి ఏకాదశి బుధవారం రోజున నిర్వహించినటువంటి పూజా కార్యక్రమలో ఏకానంలో పాల్గొని ఉపవాసం ఉంటూ రాత్రిపూట గుడిలోనే జాగారం చేస్తూ గురువారం తెల్లవారుజామున ఉదయం ఏడు గంటల కు ఉపవాసం విరమించుకొని పూజా కార్యక్రమాన్ని ముగించుకున్నటువంటి భక్తులకు, భజన బృందానికి మేళ్లచెరువుకు చెందినటువంటి కొంకపాక వెంకటేశ్వర శర్మ,కస్తూరి జ్ఞాపకార్థం వారి కుమారులు కొంకపాక విష్ణు వర్ధన్ శర్మ,ధనుంజయ శర్మ దేవుని కార్యక్రమాన్ని విజయవంతంగా చేసినందుకు గుర్తుగా శాలువాలను బహుకరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అంబటి రామకృష్ణారెడ్డి,పూజారి నార్ల మహేష్ శర్మ,భజన బృందం సభ్యులు బోరెడ్డి లింగమ్మ,గంధం వాని,ఊస్తేలా అంజమ్మ,వీరం రెడ్డి కామేశ్వరమ్మ, సత్యవతి,శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.





# గృహజ్యోతి,మహాలక్ష్మి మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలి..తహసీల్దార్ శ్రీనివాసశర్మ

**వేములపల్లి, అక్షిత న్యూస్:**



మండలంలో 28 డిసెంబర్ 2023 నుండి 06 జనవరి 2024 వరకు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో గృహజ్యోతి పథకము ఉచిత విద్యుత్తు 200 యూనిట్ల కొరకు , మహాలక్ష్మి పథకము గ్యాస్ సబ్సిడీ కొరకు దరఖాస్తు చేసుకొని అర్హత కలిగి ఉండి మంజూరి కాని లబ్ధిదారులు దిగువ తెలిపిన జిరాక్స్ పేపర్లు తీసుకొని మండల ప్రజా పరిషత్తు కార్యాలయములో నిర్వహిస్తున్న ప్రజాపాలన సేవ కేంద్రములో మంజూరి కొరకు దరఖాస్తు చేసుకొని ఎడిట్ చేయించుకోవాలని మండల తహసిల్దార్ శ్రీనివాస శర్మ తెలిపారు. గృహజ్యోతి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు మంజూరి కోసం ప్రజా పాలన దరఖాస్తు రసీదు, రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన ఆధార్ కార్డు ,రేషన్ కార్డు చివరి నెల కరెంట్ బిల్లు జీరాక్స్ లను తీసుకొని రావాలన్నారు.మహాలక్ష్మి పథకం గ్యాస్ రూ.500 సబ్సిడీ మంజూరి కొరకు ప్రజా పాలన దరఖాస్తు రసీదు,రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన ఆధార్ కార్డు ,రేషన్ కార్డు , ఎల్ పీజీ గ్యాస్ కనెక్షన్ ఐడి నెంబర్ఉన్న గ్యాస్ పాసు పుస్తకము జిరాక్స్ లను తీసుకొని రావాలని ఆయన సూచించారు.పైన తెలిపిన వివరములతో పాటు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తమ మొబైల్ ఫోనును వెంట తీసుకురావాలన్నారు .ఆ మొబైల్ కు ఓటిపి వస్తుందని ఓటిపి నంబర్ తో ప్రజాపాలన పోర్టల్ లో దరఖాస్తు చేసుకున్న పథకం మంజూరీ కొరకు వివరములు ఎడిట్ చేసి అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# జిల్లా స్థాయి బహుమతిని అందుకున్న విద్యార్థిని

చేర్యాల,జులై 18 అక్షిత ప్రతినిధి: ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన డ్రాయింగ్ పోటీలో (పోస్టర్ మేకింగ్) లో చేర్యాల మడలంలోని నాగపురి గ్రామ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలకు చెందిన 8వ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థిని భీమనపల్లి దీక్షిత జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి సాధించినందున, గురువారం జిల్లా విద్యా అధికారి ఈ శ్రీనివాస్ రెడ్డి, సెక్టో రియల్ అధికారి భాస్కర్ స్థానిక గెజిటెడ్ హెచ్ఎం విజయ్ కుమార్, న్యాయ నిర్ణేతలు లత, రామకృష్ణ ల చేతుల మీదుగా ఈ బహుమతిని దీక్షిత విద్యార్థిని అందుకున్నారు. ఈ సందర్భంగా బహుమతి సాధించిన విద్యార్థి దీక్షితను మరియు గైడ్ ఉపాధ్యాయులు స్వర్ణ కుమార్, లక్ష్మణ్ లను, పాఠశాల హెచ్ఎం ఎలికట్టే ఐలయ్య మరియు ఉపాధ్యాయులు కృష్ణ మూర్తి, పద్మ, నిరుపమ,విజయ్ కుమార్, మనోజ్ కుమార్,ప్రకాష్ రెడ్డి,మాధవి, కనక లింగం,రాజేశ్వరి అభినందించారు.



# మోరి జాము తిపిస్తున్న కౌన్సిలర్







**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

భువనగిరి పట్టణములో రాంనగర్ జెసిపి ద్వారా మోరీ జాము తిపిస్తున్న మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ పంగ రెక్క స్వామి ఈ సందర్భంగా వారు. మోరీలో. నీళ్లు. వెళ్లకుండా. జాము. నీళ్లు. నీలిచి. దోమలు. మరియు. దూర్వసన. వచ్చి. ఇండ్లముందర. జా మై ప్రజలకు జ్వరాలకు ఆరోగ్యములు. క్షీనించి రాంనగర్ ప్రజలు తీవ్ర ఇబందిలకు గురివుతున్నారు మాట్లాడుతూ. కావున ..ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మోరిలను వెంటనే శుభ్రం చేయాలని పరిశుద్ధ కార్మికులకు తెలియజేశారు మరియు. మెయిన్ రోడ్డు. మీద. స్కూలుకు. వెళ్లే. దారిలో. వర్షపు. నీరు. నీలిచి. స్కూల్ పిల్లలకి. ప్రజలకు. తీవ్ర. ఇబంది. కలుగుతుంది. కావున. గుంతలో. మొరము. పోసి. ప్రజలకు. ఇబంది కాకుండా చేయించారు .ఈ కార్యక్రమంలో.కౌన్సిలర్ బొర్రా రాకేష్ గారు జవాన్ సునీల్ జవాన్ నర్సింగరావు గిరి .పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి,మహాలక్ష్మి మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలి..తహసీల్దార్ శ్రీనివాసశర్మ

**వేములపల్లి, అక్షిత న్యూస్:**

మండలంలో 28 డిసెంబర్ 2023 నుండి 06 జనవరి 2024 వరకు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో గృహజ్యోతి పథకము ఉచిత విద్యుత్తు 200 యూనిట్ల కొరకు , మహాలక్ష్మి పథకము గ్యాస్ సబ్సిడీ కొరకు దరఖాస్తు చేసుకొని అర్హత కలిగి ఉండి మంజూరి కాని లబ్ధిదారులు దిగువ తెలిపిన జిరాక్స్ పేపర్లు తీసుకొని మండల ప్రజా పరిషత్తు కార్యాలయములో నిర్వహి స్తున్న ప్రజాపాలన సేవ కేంద్రములో మంజూరి కొరకు దరఖాస్తు చేసుకొని ఎడిట్ చేయించుకోవాలని మండల తహసిల్దార్ శ్రీనివాస శర్మ తెలిపారు. గృహజ్యోతి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు మంజూరి కోసం ప్రజా పాలన దరఖాస్తు రసీదు, రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన ఆధార్ కార్డు ,రేషన్ కార్డు చివరి నెల కరెంట్ బిల్లు జీరాక్స్ లను తీసుకొని రావాలన్నారు.మహాలక్ష్మి పథకం గ్యాస్ రూ.500 సబ్సిడీ మంజూరి కొరకు ప్రజా పాలన దరఖాస్తు రసీదు,రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన ఆధార్ కార్డు ,రేషన్ కార్డు , ఎల్ పీజీ గ్యాస్ కనెక్షన్ ఐడి నెంబర్ఉన్న గ్యాస్ పాసు పుస్తకము జిరాక్స్ లను తీసుకొని రావాలని ఆయన సూచించారు.పైన తెలిపిన వివరములతో పాటు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తమ మొబైల్ ఫోనును వెంట తీసుకురా వాలన్నారు .ఆ మొబైల్ కు ఓటిపి వస్తుందని ఓటిపి నంబర్ తో ప్రజాపాలన పోర్టల్ లో దరఖాస్తు చేసుకు న్న పథకం మంజూరీ కొరకు వివరములు ఎడిట్ చేసి అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# రైతులకు రుణాల మాఫీ చేయటం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సి.ఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రైతుల రుణాలను మాఫీ చేయటం పట్ల శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నల్లగండ్ల లోని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ కార్యాలయంలో తమ ఆనందం ను వ్యక్తం చేస్తూ సి.ఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం ను నిర్వహించారు. ఈ సంధర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానం ను చిత్త శుద్ధి తో అమలు చేయడం లోకాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం ముందు ఉంటుందని ఆయన తెలిపారు. రైతుల మేలు కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మరోసారి సిఎం రేవంత్ రెడ్డి తన చేతలతో చూపించారని అయనకు కాంగ్రెస్ పార్టీ కి తెలంగాణ లో అపూర్వ ఆధరణ లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్, కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, కృష్ణ పటేల్ గౌడ్, మనేపల్లి సాంబ శివరావు, దోర్నాల రవి కుమార్, తాండ్ర రాంచందర్ గౌడ్, సురేష్ యాదవ్, రాంబాబు, నవీన్ నేత,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో నవోదయ సైనిక్ స్కూల్, బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో గురువారం కేక్ కట్ చేశారు. బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్ నవోదయ సైనిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుద్దుల సైదులు, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు మహేష్ నాయుడు, నాయకులు పరమేష్,మండల పార్టీ అధ్యక్షులు చిన్నాల అంజి యాదవ్, మాడుగులపల్లి మండల అధ్యక్షులు తండు మహేష్ గౌడ్ విద్యార్థులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



# రాయల చంద్రశేఖర్ మృతి ప్రజాఉద్యమాలకు తీరని లోటు

## -ఆయన అకాల మరణంపై మాజీ ఎంపీ నామ విచారం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

సీపీఐ (ఎంఎల్ మాస్ లైన్) కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ కేంద్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీనియర్ నేత రాయల చంద్రశేఖర్ అకాల మరణం పట్ల మాజీ బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. ప్రజా ఉద్యమాల కోసం అలుపెరగని పోరాటం చేసిన కమ్యూనిస్ట్ గా రాయల చంద్రశేఖర్ చెరగని ముద్ర వేశారన్నారు. ఖమ్మం ఎస్ఆర్ అండ్ బిజి ఎన్ ఆర్ కాలేజీ లో ఆయన విద్యార్థి సంఘం ప్యానెల్ లో జాయింట్ సెక్రెటరీ గా కూలీ సంఘం నాయకుడిగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశారన్నారు.రైతులు రైతు కూలీల సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమ సంయుక్త కిసాన్ మోర్చా ఆలిండియా జనరల్ కౌన్సిల్ మెంబర్ గా తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా పని చేశారన్నారు.రాయల అనేక సమస్యలు ఎదుర్కొన్నప్పటి కి ప్రజల పక్షాన పోరాడారు అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ కేంద్ర కమీటీ సభ్యులు గా చివరి వరకు తాను నమ్మిన సిద్ధాంతాలకు అంకిత భావంతో పనిచేసిన నేత రాయల చంద్రశేఖర్ అని నామ పేర్కొన్నారు.రాయల చంద్రశేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలిపారు.



# విద్యార్థుల మనసు చూరగొన్నప్పుడే గుర్తింపు

## మండల విద్యాధికారి బాలాజీ నాయక్

**వేములపల్లి, అక్షిత న్యూస్ :**

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థుల మనసు చూరగొన్నప్పుడే గుర్తింపు లభిస్తుందని వేములపల్లి మండల విద్యాధికారి బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీ, పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యా యులకుపాఠశాల ప్రధానో పాధ్యా యులు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి, విద్యార్థుల మనసులో చోటు సంపాదించి, వారి మనసు చూరగొన్నప్పుడే ఉపాధ్యాయులకు నిజమైన గుర్తింపు లభిస్తుందన్నారు. ఉపాధ్యాయులు ఎక్కడికి వెళ్ళినా విద్యార్థుల మనసు చూరగొనే విధంగా పని చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి సన్మాన గ్రహితలు యేలేటి వినోద్ కుమార్ , గుడిపాటి కోటయ్యయాదవ్, నల్లమేకల వెంకయ్య, పెండెం నాగలక్ష్మి ఉపాధ్యాయులు జగన్మోహన్ , అమరేందర్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీధర్ కుమార్, చైతన్య లత, విజయ నిర్మల,జనార్ధన్, జయమ్మ, ఖమ్రున్నిసా, వసుంధర, దేవేందర్ రెడ్డి, సైదులు, సక్కుబాయి తోపాటు విద్యార్థులు, గ్రామస్థులు రవి కుమార్ , సతీష్, పవన్ , వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో వన మహోత్సవం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహొత్సవం లో భాగంగా మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లో మొక్కలు నాటిన ఎండి శ్రీ నామ కృష్ణయ్య పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి బాధ్యత తీసుకోవాలని మానవాళికి ఎక్కువ లబ్ధి చేకూరే విధంగా అనగా కార్బన్ డయాక్సైడ్ ఎక్కువగా తీసుకునే చెట్లు నిమ్మ మర్రి మారేడు ఉసిరి మామిడి వెలగా వేప చింత చెట్లు పెంచుటవలన ఈ చెట్లు ఎక్కువగా కార్బన్ డయాక్సైడ్ తీసుకుని మానవాళికి ఎక్కువ ఆక్సిజన్ అందిస్తాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జిఎం అజయ్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రావు అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కోటయ్య పాల్గొన్నారు.

# మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్కు అందజేసిన సిపి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఆకస్మికంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ భద్రత నుండి మంజూరైన చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం అందజేసారు. వివరాల్లోకి వెళితే అర్మడ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రాజు గత మార్చ్ 13 వ తేదిన అనారోగ్యం తో మరణించాడు. దీనితో తెలంగాణ పోలీస్ భద్రత పథకం ద్వారా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి మంజూరు చేసిన 7లక్షల 89 వేల ల రూపాయల చెక్కులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ సతీమణి మాధవికి అందజేసారు, ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు, శాఖపరంగా రావల్సిన బెనిఫిట్లను అందజేసేందుకు తక్షణ చర్యలు గైకొనాల్సిందిగా పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సాక్షిగా మాట ప్రకారం రుణమాఫీ చేశాం

## : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి సాక్షిగా రైతులకు పంట రుణాలను మాఫీ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపించారని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం తొలి విడతగా రూ.లక్ష మేర రుణాలున్న రైతుల రుణమాఫీ జరుగుతున్న సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిశేకం చేసి రైతులతో ఎడ్ల బండి పై ర్యాలీగా బయలుదేరి వలిగొండ రైతు వేదికలో వీడియో కాన్వరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రుణ మాఫీ కార్యక్రమం ప్రారంబోత్సవంలో హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో 9000 పై చిలుకు మంది రైతులకు పంట రుణాల మాఫీ అవుతున్నాయని కేసీఆర్ అడ్డమైన ప్రాజెక్టులు కట్టి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపించారు. రాహుల్ గాంధీ వరంగల్ లో ఇచ్చిన హామీని నిలబెట్టిన నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నాడు వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో రుణమాఫీ నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో రుణమాఫీ అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రైతులకు రుణమాఫీ అమలు అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ సొమ్ము...





## రైతు రుణమాఫీ - 2024, నిధుల విడుదల కార్యక్రమం....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం నాడు, రైతు రుణమాఫీ - 2024, నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా అన్ని జిల్లాల రైతు వేదికల్లో మంత్రులు,ఎంపీలు, ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు, కలెక్టర్లు, రైతులతో వర్చువల్ విధానం (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా) ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడి, రైతు రుణ మాఫీ పథకాన్ని ప్రారంభించారు. జిల్లాలోని గానుగపహాడ్ లోని రైతు వేదిక నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామాల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకన్న, మండల ప్రత్యేక అధికారులు నరేందర్, కొండల్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

## ఎమ్మెల్యేకు ఆశాల వినతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డా. మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ సమ్మె కాలంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని, ఆశలకు నష్టం కల్గించే పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ వ్యాక్సినేషన్ లో పని తక్కువ పారితోషకం ఇవ్వాలన్నారు. ఆశా వర్కర్లకు 50 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు ఆశా వర్కర్లు చనిపోతే మట్టి ఖర్చులు కింద 50 వేలు ఇవ్వాలన్నారు. అర్హత కలిగిన ఆశాలకు పదోన్నతి కల్పించాలన్నారు. ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని ఆరు నెలల మెడికల్ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బైరం దయానంద్ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి, మండల, దామరచర్ల మండలం నాయకురాలు రమణకుమారి, పద్మ, గౌసియా, శారద, వేములపల్లి ఆశలు విగ్నేశ్వరి, బంగారు గడ్డ వసంత, జయమ్మ, నాగలక్ష్మి, నిర్మల, ప్రకాష్ నగర్ ఆశాలు జ్యోతి, మంగతాయి, అడవిదేలపల్లి జానకమ్మ, సావిత్రమ్మ పాల్గొన్నారు.

